విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

గురువారం 14 ఆగస్టు 2025 8 పేజీలు

నాగార్జునసాగర్ డ్యామ్ నుంచి 26 క్రస్ట్ గేట్ల ద్వారా విడుదల అవుతున్న వరద నీరు, ప్రకాశం బ్యారేజీ నుంచి సముద్రంలోకి ....

వర్ష బీభత్సం

- భారీ వర్షాలతో ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల అతలాకుతలం
- లోతట్టు ప్రాంతాలు జలమయం
- విజయవాడలో ముగ్గురు మృతి
- మరో ముప్పు...పొంగుతున్న బుడమేరు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఉమ్మడి కృష్ణా, గుంటూరులు జిల్లాల్లో భారీ వర్షం అతలాకుతలం చేసింది. లోతట్టు ప్రాంతాలన్నీ వాగులు, చెరువులు, రోడ్లు పూర్తిగా జలమయమయ్యాయి. వరి పొలాలు చెరువులను తలపిస్తున్నాయి... కృష్ణాకు పెరిగిన వరద ప్రవాహంతో నాగార్జునసాగర్ 26 క్రస్ట్ గేట్లను వదిలి 2,69,445 లక్షల క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదల చేస్తున్నారు... పులిచింతలకు వచ్చిన వరదను పూర్తిగా దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజీ నుంచి 3.97 లక్షల వరద నీరు సముద్రంలో విడుదల చేస్తున్నారు.. వరద పెరగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. డ్రైనేజీలు, మ్యాన్‌హోళ్లు పొంగి దాదాపుగా 3 అడుగుల వర్షపు నీరు రోడ్లపైకి చేరుకుంది.

రాజధాని తుళ్లూరులో పొంగిపొర్లుతున్న వాగులు

విశాలాంధ్ర-విజయవాడ/మచిలీపట్నం/గుంటూరు/ పల్నాడు: నగరంలోని ప్రమాదవశాత్తు వేరువేరు ఘటనల్లో ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. 53డివిజన్‌లోని డ్రైనేజీ మరమ్మత్తుల కోసం మున్సిపల్ అధికారులు తీసిన గోతిలో పడి టీడీపీ డివిజన్ అధ్యక్షుడు మధుసూధనరావు వ్యక్తి మరణించారు. మరో పాతబస్తీ అవుట్ ఫాల్ డ్రైన్‌లో పడి ఎస్‌కె ముత్తా జాన్ మృతి చెందారు. భారీ వర్షాలతో నగరంలోని లయోలా కాలేజీ దగ్గర ఉన్న చెట్టు కూలిపోయింది. అటువైపు వచ్చిన ఆ వ్యక్తిని చెట్టును ఢీకొట్టడంతో అక్కడికక్కడే చనిపోయాడు. వివిధ ఘటనలో చనిపోయినవారి మృతదేహాలను పోస్టుమార్టంకు ప్రభుత్వ ఆసుపత్రికి -మిగతా 2 లో ...

శుభం మహేశ్వరి కోల్డ్‌స్టోరేజ్ బాధితులకు
పరిహారాన్ని చెల్లించాలి

సీపీఐ గుంటూరు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి : జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-దుగ్గిరాల : దేశ భవిష్యత్తుకు ఆశ కిరణం ఎర్రజెండాయేనని, ప్రజా సమస్యల పరిష్కరించడంలో ఎర్రజెండా ఎప్పుడూ ముందుంటుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ స్పష్టం చేశారు. దుగ్గిరాల మండల మహాసభ పెద్దవడ్లపూడి గ్రామ చైతన్యనగర్‌లోని సాయిబాబా గుడి ప్రాంగణంలో జరిగింది. ముందుగా రేవేంద్రపాడు సెంటర్‌లో ఎర్రజెండాను పఠాన్ రషీద్‌ఖాన్ ఆవిష్కరించారు. ఈ మహాసభలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య పలు విప్లవ గేయాలను ఆలపించారు. ఈ మహాసభకు యార్లగడ్డ శివయ్య అధ్యక్షత వహించారు. మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన జంగాల అజయ్‌కుమార్ తన ప్రసంగాన్ని -మిగతా 2 లో ...

సామ్రాజ్యవాదుల గుండెల్లో
సింహస్వప్నం ఫిడెల్ కాస్ట్రో

నిరంకుశ విధానాలతో దేశాలపై ఆర్థిక దాడులను తిప్పికొట్టాలి : దోనేపూడి శంకర్, జి.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: సామ్రాజ్యవాదుల గుండెల్లో ఫిడెల్ కాస్ట్రో సింహస్వప్నంగా నిలిచారని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు పేర్కొన్నారు. పార్టీ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో నగరంలోని దాసరి భవన్‌లో బుధవారం ఫిడెల్ కాస్ట్రో 99వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొలుత రాష్ట్ర పార్టీ సీనియర్ నాయకులు వై.చెంచయ్య ఫిడెల్ కాస్ట్రో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జి కోటేశ్వరరావు మాట్లాడుతూ 1926 ఆగస్టు 13 వ తేదీన కాస్ట్రో క్యూబాలోని మయారి పట్టణానికి సమీపంలో ఉన్న బిరాన్ అనే గ్రామంలో జన్మించిన కాస్ట్రో 1947లో క్యూబా పీపుల్స్ పార్టీలో చేరి, 1950లో హవానా విశ్వవిద్యాలయం నుండి న్యాయశాస్త్రంలో పట్టా -మిగతా 2 లో ...

రైతులను ఆదుకోవాలి

రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్

విశాలాంధ్ర-పెదకాకాని : మండలంలో బుధవారం రైతు సంఘం నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ మాట్లాడుతూ గత రాత్రి కురిసిన అకాల వర్షానికి నంబూరు గ్రామంలో మెయిన్ రోడ్ నుంచి నంబూరు వెళ్లే రోడ్డు చెరువు తెగిపోయి రాకపోకలకు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందిగా ఉందని అలాగే గుంటూరు ఛానల్ కరకట్టలు తెగి పొలాల్లోకి నీరు చేరి పంటలు దెబ్బతిన్నాయని వెంటనే వ్యవసాయ

అధికారులు మండలంలో నష్టపోయిన రైతులను గుర్తించి వారికి తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పెదకాకాని నుంచి వెళ్ళు మురుగు నీరు చెరువు తెగి మంచినీటి చెరువులో కలవడం వల్ల ఆ నీరు పంచాయతీ అధికారులు సరఫరా చేస్తే ఆ నీరు తాగటంతో ప్రజలకు ఇబ్బంది ఏర్పడుతుందని అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

శుభం మహేశ్వరి కోల్డ్‌స్టోరేజ్ బాధితులకు పరిహారాన్ని చెల్లించాలి

కొనసాగిస్తూ దేశ ప్రజల ఔన్నత్యం కోసం ప్రగతి కోసం పీడిత ప్రజల అభ్యున్నతికి అలుపెరగని పోరాటం చేసిందని గుర్తుచేశారు. రైతులకు వ్యతిరేకంగా నల్లచట్టాలను చేసి రైతుల ఉద్యమాలకు తలొగ్గి వాటిని వాపస్ తీసుకున్న మోదీ బుద్ధి మారలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాద బాధిత పసుపు రైతులకు ప్రభుత్వం ఇస్తానన్న నష్టపరిహారాన్ని తక్షణమే చెల్లించాలని జంగాల డిమాండ్ చేశారు. సామాజిక వివక్షత మోదీ ప్రభుత్వం లక్ష్యంగా మారిందని జంగాల ఆరోపించారు. నెల 17, 18 తేదీలలో గుంటూరు జిల్లా 26వ మహాసభలు జరుగనున్నాయని వీటిని జయప్రదం చేయాలని జంగాల పిలుపునిచ్చారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో ఎర్రజెండా కృషి మరువలేనిదని ఆయన అన్నారు. ఈ మహాసభ అనంతరం నూతన కమిటీని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య ప్రకటించారు.

నూతన కమిటీ ఎన్నిక:

దుగ్గిరాల మండలం నూతన కమిటీని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య ప్రకటించారు. నూతన కమిటీ సభ్యులుగా 10 మందిని ఎన్నుకున్నారు. దుగ్గిరాల మండల కార్యదర్శిగా సయ్యద్ కరీముల్లా, సహాయ కార్యదర్శులుగా యార్లగడ్డ శివయ్య, ఎస్‌కె కరీముల్లాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట మాల్యాద్రి, మేడా హనుమంతరావు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, ముసునూరి సుహాస్, జవ్వాది సాంబశివరావు, సైకం శివయ్య, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సామ్రాజ్యవాదుల గుండెల్లో సింహస్వప్నం ఫిడెల్ కాస్ట్రో

పొందారన్నారు. తరువాత కాస్ట్రో హవానాలోనే న్యాయవాదిగా ప్రాక్టీసు ప్రారంభించి, 1952లో క్యూబా ప్రతినిధుల సభ ఎన్నికలలో పోటీచేశారన్నారు. 1959లో క్యూబా నియంత బాటిస్టాను ప్రపంచ విప్లవ తార చేగువేరా సహకారంతో సాయుధ పోరాటం ద్వారా తొలగించి కాస్ట్రో అధికారం చేపట్టారన్నారు. అప్పటినుంచి 2008 వరకు సుదీర్ఘకాలం క్యూబాను పరిపాలించి పశ్చిమార్థ భూగోళంలో మొట్టమొదటి సామ్యవాద దేశంగా మార్చారనీ, అధికారం చేపట్టిన వెంటనే అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, కృష్ణాజిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అమెరికా నేడు సామ్రాజ్యవాద పెత్తందారీ నిరంకుశ విధానాలతో అనేక దేశాలపై చేస్తున్న ప్రత్యక్ష, పరోక్ష దాడులను వ్యతిరేకించాలని, అహంకార ధోరణిలో సుంకాల పేరుతో ప్రపంచ దేశాలపై ఆర్థిక దాడులను చేస్తున్న విధానాలపై క్యూబాను స్ఫూర్తిగా తీసుకొని పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు యం. రాజేంద్రప్రసాద్, సిపిఐ నాయకులు బుట్టి రాయప్ప, పంచదార్ల దుర్గాంబ, తాడి పైడయ్య, కొట్టు రమణరావు, తూనం వీరయ్య, దోనేపూడి సూరిబాబు, ఎస్.కె.నజీర్, యద్ల కృష్ణకిషోర్, మహిళా సమాఖ్య నాయకులు నీలం భాగ్యలక్ష్మి, యువజన సమాఖ్య నాయకులు లంకా గోవిందరాజులు, విద్యార్థి నాయకులు కార్తీక్, మూలి శివన్నారాయణ, ఆర్.పిచ్చయ్య, షైక్ అలీ, బి.వీరాంజనేయులు, రవి తదితరులు పాల్గొన్నారు.

వర్ష బీభత్సం

(మొదటి పేజీ తరువాయి)

తరలించారు.

పొంగుతున్న బుడమేరు....

భారీ వర్షాలు కారణంగా విజయవాడకు మరో ముప్పు పొంచి ఉంది. బుడమేరు పొంగిపొర్లుతుండటంతో పరివాహక ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. బుడమేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర ప్రజలను హెచ్చరించారు. ఫ్లడ్ అలర్ట్ జారీ చేసి, లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులకు సూచించారు. ఇక, భారీ వర్షాల కారణంగా అచ్చంపేట-మాదిపాడు రహదారిపైకి వరద నీరు వచ్చి చేరింది. దీంతో అమరావతి- విజయవాడ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.

అధికారులు నిర్లక్ష్యంతో ముగ్గురి మృతి : జి.కోటేశ్వరరావు

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రభుత్వ అధికారుల వైఫల్యం వల్ల నగరంలో పలు ప్రాంతాలు నీటముంగిన పరిస్థితి నెలకొంది అని సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు విమర్శించారు. స్థానిక దాసరి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాతావరణ శాఖ వారు వర్షాలపై ముందస్తు హెచ్చరికలు జారీచేసినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా గత రాత్రి కురిసిన వర్షం కారణముగా నగరంలో అనేక ప్రాంతాలలో ప్రజలు రెండు నుంచి మూడు అడుగుల నీటిలో జాగారం చేయవలసిన పరిస్థితి నెలకొందన్నారు. ఈ నిర్లక్ష్యం కారణంగా పాతబస్తీ అవుట్ ఫాల్ డ్రైన్‌లో పడి ఎస్.కె.ముత్తు జాన్ (38) అనే యువకుడు, 53వ డివిజన్ గులాం మొహిద్దీన్ వీధి. సుబ్బరామయ్య వీధి లో యూ.జి.డి. మరమ్మత్తుల కోసం తీసిన గోతులలోపడి మధుసూదనరావు(51) అలాగే లయోలా కాలేజీ సమీపంలో మరో వ్యక్తి మరణించడం బాధాకరం అని ఈ మరణాలకు ప్రభుత్వ అధికారులే పూర్తి బాధ్యతవహించాలని అన్నారు. ఈ సమావేశంలో నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ అరుణ్‌బాబు

విశాలాంధ్రబ్యూరో-పల్నాడు జిల్లా: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రానున్న మూడు రోజులపాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి అన్ని రకాల ముందు జాగ్రత్తలను తీసుకోవాలని కలెక్టర్ పి అరుణ్‌బాబు ఆదేశించారు. జిల్లా అధికారులు, మండల నోడల్ అధికారులు, ఆర్‌డిఓలు, తాశీల్దార్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని ఆయా శాఖలు తీసుకున్న ముందు జాగ్రత్త చర్యలపై సమీక్షించారు. ఈ వర్షాల కారణంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మండల నోడల్ అధికారులు ఈ మూడు రోజులపాటు మండలాల్లోనే ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. జిల్లా స్థాయితో పాటు, డివిజన్, మండల స్థాయిలో కూడా కంట్రోల్ రూములను ఏర్పాటు చేయాలన్నారు. పంట పొలాల్లో నీరు నిలిచి ఉండకుండా చూడాలన్నారు. ఆర్డీఓలకు మరిన్ని సూచనలు చేశారు. జిల్లా స్థాయిలో పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ (నెం.08647252999), ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. టెలికాన్ఫరెన్స్‌లో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్రోసూరు మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్

జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ కంచి శ్రీనివాస రావు, జేసీ సూరజ్ ధనుంజయ్‌లతో కలిసి దొడ్లేరు, ఉలిటుకూరు గ్రామాల్లో వరద పరిస్థితిని పరిశీలించారు. దొడ్లేరు వద్ద కల్వర్టు పై ప్రమాదకరంగా నీరు ప్రవహిస్తున్న విషయంపై ప్రజలకు సమాచారం ఇవ్వాలని ఆర్డీవో రమణా కాంత్ రెడ్డిని ఆదేశించారు.

నాగార్జునసాగర్‌కి భారీగా వరద.. 26 క్రస్టు గేట్లు ఎత్తివేత

విశాలాంధ్ర-మాచర్ల : నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 2,28,141 లక్షల క్యూసెక్కుల వరద చేరుతుండటంతో బుధవారం సాగర్ 26 క్రస్టు గేట్లను తెరచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రాజెక్టు ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 28,745 క్యూసెక్కుల నీరు, కుడి కాలువకు 4050 క్యూసెక్కులు, ఎస్ఎల్బీసీకి 1800 క్యూసెక్కులు నీరు విడుదల అవుతుంది. సాగర్ నుంచి మొత్తం అవుట్ ఫ్లోగా 2,69,445 క్యూసెక్కుల నీరు విడుదల అవుతోంది. సాగర్ ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు ఉండగా ప్రస్తుతం సాగర్ నీటి మట్టం 589.50 అడుగుల వద్ద కొనసాగుతుంది. సాగర్ ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు ఉండగా ప్రస్తుతం 308.7614 టీఎంసీల వద్ద కొనసాగుతోంది. వరద ఉధృతి మరో రెండు రోజులపాటు కొనసాగే అవకాశాలు ఉన్నట్లు డ్యామ్ అధికారులు తెలిపారు.

స్వాతంత్ర వేడుకలకు సర్వం సిద్ధం : జేసీ

విశాలాంధ్ర-విజయవాడ: 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా ప్రభుత్వం నిర్వహించేందుకు నగరంలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియాన్ని సర్వాంగ సుందరంగా అధికారులు తీర్చిదిద్దారు. దీంతో నగరం మువ్వన్నెల జెండాలతో రెపరెపలాడుతోంది. బుధవారం ఉదయం స్టేడియంలో అధికారులు స్వాతంత్ర దినోత్సవ రిహార్సల్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ విద్యార్థులు, పోలీస్ దళాలు, వివిధ ప్రభుత్వశాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాలను ప్రదర్శించి మార్చ్ ఫాస్ట్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రాంగణానికి చేరుకునే ప్రాంతాల్లో వివిధమైన ట్రాఫిక్ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులకు సూచిస్తూ, వారు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ కేజీవీ సరిత, డీసీపీ (ఐఎస్ డబ్ల్యూ) ఎస్వీడీ ప్రసాద్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఎమ్.వై. దానం, ఆర్టీసీ ఈడీ జీ. విజయ రత్నం, అసిస్టెంట్ డైరెక్టర్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ నాన్ క్యాడర్ ఎస్పీ టి. శోభా మంజరి, ఏసీపీ సౌత్ (లా అండ్ ఆర్డర్) డి. పవన్ కుమార్, ఆర్ అండ్ బీ డీఈ శశిభూషణ్, సెంట్రల్ ఎమ్మార్వో వెంకట్రామయ్య, తదితర అధికారులు పాల్గొన్నారు.

సమాజ నిర్మాణానికి నషా ముక్త్ భారత్ అభియాన్

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నషా ముక్త్ భారత్ అభియాన్ సందర్భంగా డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి నషా ముక్త్ భారత్ అభియాన్ ఒక మార్గమని వివిఎంసి మేనేజర్ ప్రభావతి అన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఆదేశాల మేరకు స్థానిక వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద బుధవారం నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత భవిష్యత్తును కాపాడాలంటే ప్రతి ఒక్కరూ డ్రగ్స్ వ్యతిరేకంగా పోరాడాలని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా అవగాహన పెరగాలని తెలిపారు. డ్రగ్స్ ప్రభావం నుంచి సమాజాన్ని రక్షించేందుకు ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని, ఇలాంటి కార్యక్రమాలు స్థిరంగా నిర్వహించడం ద్వారా సమాజంలో చైతన్యం పెరిగి డ్రగ్స్ వాడకంపై నియంత్రణ సాధ్యమవుతుందన్నారు. ముందస్తుగా ఏర్పాటు చేసిన మాన్సూన్ రెస్పాన్స్ టీం, ఫ్లడ్ రెస్పాన్స్ టీం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయన మాట్లాడుతూ వరద ముంపు ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు పునరావాస కేంద్రాలకు వెంటనే తరలి వెళ్లాలని, ప్లానింగ్ సిబ్బంది వాళ్లకి అవగాహన కల్పించాలని, వరద ముంపు ప్రాంతాల్లో మైకు ద్వారా ప్రచారంతో ప్రజలందరికీ అవగాహన కల్పించాలని, ఆ ప్రాంతాలకు ఫ్లడ్ రెస్పాన్స్ టీంలు 24 గంటల్లో మూడు షిఫ్ట్‌ల్లో పని చేస్తూ, వరద నీరు నివాస ప్రాంతాల్లోకి రాకుండా ఎప్పటికప్పుడు గల్వార్లతో, ఆయిల్ ఇంజన్లతో తీసేయాలని ఆదేశించారు. వర్షపు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో మాన్సూన్ రెస్పాన్స్ టీంలు అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు రోడ్లమీద నీటి నిల్వలను తీసివేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె.షమ్మీ, ఈఈ సామ్రాజ్యం, ఏసీపీ మోహన్‌బాబు, ఏఎంవోహెచ్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రగతి పథంలో ఎన్టీఆర్ జిల్లా

జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్

విశాలాంధ్ర-విజయవాడ: అన్ని రంగాల్లోనూ వృద్ధి లక్ష్యాలను చేరుకుని జిల్లాను ప్రగతిపథంలో నిలపాలని రాష్ట్ర వైద్యశాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు. నగరంలోని ఇరిగేషన్ కాంపౌండ్‌లోని రైతు శిక్షణ కేంద్రంలో ఎన్టీఆర్ జిల్లా మూడో సమీక్షా కమిటీ (డీఆర్‌సీ) సమావేశం ఇన్‌ఛార్జ్ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, యార్లగడ్డ వెంకటరావు, వసంత వెంకట కృష్ణ ప్రసాద్, తంగిరాల సౌమ్య, శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, కొలికపూడి శ్రీనివాసరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం తదితరులు హాజరయ్యారు. తొలుత కలెక్టర్ లక్ష్మీశ.సుపరిపాలనలో తొలి అడుగు పనుల్లో ప్రగతిని వివరించారు. మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు సానుకూల దృక్పథంతో పని చేయాలని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు, స్వర్ణాంధ్ర లక్ష్యాలను చేరుకునేందుకు నియోజకవర్గాల దార్శనిక ప్రణాళికలపై దృష్టిసారించాల్సిన అవసరముందన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో కె.కన్నమనాయుడు, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, సీపీవో వై.శ్రీలత, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్డీవో కె.మాధురి, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు తదితరులు హాజరయ్యారు.

ప్రభుత్వ పరీక్షల నిర్వహణలో అపశృతి

విశాలాంధ్ర, విస్సన్నపేట : ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యాభివృద్ధికి పలు చర్యలు చేపడుతున్నామని ఒకవైపు పాలకులు ప్రకటనలిస్తుండగా, బోధన సంగతెలా ఉన్నా, పరీక్షల నిర్వహణ సైతం గందరగోళ పరిస్థితులను సృష్టిస్తున్న సంఘటన తాజాగా ఎన్టీఆర్ జిల్లావ్యాప్తంగా జరిగింది. వివరాల్లోకి వెళితే...ప్రస్తుతం ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఎఫ్ఎ-1(ఫార్మెటివ్ అసెస్మెంట్) పరీక్షలు నిర్వహిస్తోంది. వీటిని గతంలో అస్సైన్మెంట్ పరీక్షలుగా నిర్వహించేవారు. ఈ పరీక్షలకు సంబంధించి ముద్రించిన ప్రశ్నాపత్రం నాలుగు పేజీల్లో విద్యార్థులకు అందించాల్సి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఇందుకు సంబంధించి మంగళవారం హిందీ పరీక్షలు నిర్వహించారు. వీటిలో ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించి ప్రభుత్వం పంపిన ప్రశ్నాపత్రాల్లో నాలుగు పేజీల్లో 1,2 పేజీల్లో ఉన్న ప్రశ్నలనే, 3,4 పేజీల్లో పునరావృతం చేశారు. దీన్ని పరీక్షా సమయానికి గుర్తించిన ఉపాధ్యాయుల నుంచి అధికారులకు సమాచారం అందటంతో హుటాహుటిన అప్పటికప్పుడు 3,4 పేజీలను వాట్సప్ గ్రూప్ ద్వారా జిల్లావ్యాప్తంగా అన్ని విద్యాలయాలకూ పంపి, హడావిడిగా పరీక్ష నిర్వహించారు.

మాదకద్రవ్యాలతో జీవితాలు నాశనం

విశాలాంధ్ర-గుడివాడ : మాదకద్రవ్యాల వల్ల విద్యార్థుల జీవితాలు నశనం అవుతున్నయాని విద్యార్థులు మత్తు పదర్థలకు దూరంగా ఉండలని 1టౌన్ సిఐ కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని ప్రవేట్ కళాశలలో మాదకద్రవ్యాలపై విద్యార్థులకు 1టౌన్ సిఐ శ్రీనివాస్ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ గుడివాడ సబ్ డివిజనల్ పోలీసు అధికారి ధీరజ్ వినీల్ ఆదేశాల మేరకు పట్టణంలోని వివిధ డిగ్రీ కాలేజీలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నష ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ విద్యార్థులతో మాదకద్రవ్యాలను వ్యతిరేకించే ప్రతిజ్ఞ చేయించడంతో పాటు, యువత నశించే మార్గాలను ఎంచుకోవద్దని, వారి జీవితాలను మాదకద్రవ్యాల వల్ల పాడుచేసుకోకూడదని కఠినంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శక్తి టిమ్ సభ్యులు గూడపాటి శిరిష, తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన.



విశాలాంధ్ర -కూచిపూడి : మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మొవ్వ పీఎం శ్రీ శ్రీ మండవ కనకయ్య జెడ్పీ స్కూల్లో బుధవారం మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పొగాకు ఉత్పత్తులు, గంజాయిలాంటి మాదకద్రవ్యాలు తో ఆరోగ్యాలను చెడకొట్టుకోవద్దనిహితవు పలికారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలు వద్దు- ఆరోగ్యమే ముద్దు నినాదాలతో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సిడిపిఓ ఎస్ ప్రసన్న విశ్వనాధ, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు ఎస్. శ్రీదేవి, మొవ్వ సెక్టార్ సూపర్వైజర్ రత్నమాల, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

భారతమాతకి జై, తిరంగా ర్యాలీ



విశాలాంధ్ర-గంపలగూడెం : భారత్ మాతాకీ జై, ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు హర్‌ఘర తిరంగా ర్యాలీ తోట మూల నుండి గంపలగూడెం గ్రామం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరంగా ర్యాలీ ఇన్చార్జ్ అన్నవరపు క్రాంతికుమార్, సహఇంచార్జ్ వనమా. సుజాత, మండల కన్వీనర్ అంకుశరావు.సూర్య ప్రకాష్, కే. నాగ గోపాలకృష్ణ, నేరళ్ళ. యుగంధర్, కొదుమూరి. సూర్యప్రకాష్, డివి. రామారావు, పాపోలు నరసింహారావు, నేరెళ్ల. నరసింహారావు నాళ్ల. చిన్న సత్యబాబు,వేములపల్లి. రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద

- 3.50లక్షల క్యూసెక్కులు నీరు చేరిక
- 5 లక్షల క్యూసెక్కులకు పెరిగే అవకాశం
- 70 గేట్లు ఎత్తి వరద దిగువకు
- పరివాహక ప్రాంతాలు అప్రమత్తం
- 91549 70454తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు : జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలు కారణంగా ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద నీరు చేరుతోంది. బుధవారం సాయంత్రానికి దాదాపుగా 3.50 లక్షల క్యూసెక్కుల నీరు చేరింది. రానున్న రోజుల్లో దాదాపుగా 5లక్షల క్యూసెక్కుల వరద నీరు చేరే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తమై బ్యారేజీ 70 గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలారు. ఈ సందర్భంగా ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో రానున్న రెండు మూడు రోజుల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్థాయని వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పులిచింతల, మున్నేరు, క్యాచ్‌మెంట్ ప్రాంతాల ద్వారా కృష్ణాకు వరదనీరు పోటెత్తే అవకాశం ఉందని, రానున్న రోజుల్లో క్రమంగా 5 లక్షల క్యూసెక్కులకు పెరిగే అవకాశం ఉందన్నారు. గ్రామ, వార్డు సచివాలయం యూనిట్‌గా 24 గంటలు ప్రత్యేక వరద పర్యవేక్షణ బృందాల ఏర్పాటు చేస్తున్నామన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో వరద హెచ్చరికల బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. వరద సంబంధించి ఎప్పటికప్పుడు పరిస్థితిని పరీవాహక గ్రామాల ప్రజలకు మైక్, టామ్ టామ్ ద్వారా తెలియజేయాలన్నారు. 91549 70454 నంబరుతో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని బుడమేరుకు వరదలంటూ వచ్చే వదంతులను నమ్మవద్దని ప్రచార మాధ్యమాల ద్వారా ప్రచారం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ పర్యటనలో నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్ రత్నకుమార్, జోనల్ కమిషనర్ కె.ప్రభుదాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరద ఫిర్యాదులకు ప్రత్యేక కంట్రోల్ రూమ్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : వరద హెచ్చరికలతో నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ 24 గంటలు అందుబాటులో ఉన్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలు వెంటనే సురక్షితమైన ప్రాంతాలకు తరలిరావాలని, వరద ప్రాంత ప్రజలు తమ ఫిర్యాదులను వీఎంసీ కార్యాలయంలో అంద చేయవచ్చని తెలిపారు. స్థానిక సితార సెంటర్ వరద ముంపు ప్రాంతంలో కమిషనర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్ కాలనీలో నివసిస్తున్న ప్రజల ఇంట్లోకి నీరు రావటంతో వారికి ముందుగానే ఇంటి వద్దనే ఆహారం అందించే ఏర్పాటు చేయాలని, పునరావస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. 8181960909 హెల్ప్‌లైన్ నెంబర్ వాట్స్అప్ ద్వారా తెలుపవచ్చని, 0866-2427485, 0866-2424172, 0866 2427485 నంబర్లకు కాల్ చేయవచ్చని, సిబ్బంది మూడు షిఫ్ట్‌ల్లో 24 గంటలు అందుబాటులో ఉంటారని తెలిపారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు

నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి

లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కృష్ణానది బుడమేరు పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, నగరంలోని వరద ముంపు ప్రాంతాల్లోత నివసిస్తున్న వారి దగ్గరలోని పునరావాస కేంద్రాలకు చేర్చాలని, పునరావాస కేంద్రంలో ఉన్న ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారికి అన్ని వసతులు కల్పించాలన్నారు.

చల్లపల్లి మండలంలో 706 హెక్టార్లలో వరిపంట నీటమునక

విశాలాంధ్ర-చల్లపల్లి : భారీ వర్షానికి చల్లపల్లి మండలంలో 706 హెక్టార్లలో వరిపంట నీటముంపుకు గురైనట్లు ప్రాథమికంగా అంచనావేసి నివేదికను ఉన్నతాధికారులకు అందించినట్లు చల్లపల్లి ఏవో కె.మురళీకృష్ణ తెలిపారు. బుధవారం ముంపు ప్రభావిత గ్రామాల్లో ఏవో పర్యటించి రైతులతో మాట్లాడి పొలాలను పరిశీలించారు. రైతులకు పలు సూచనలు, సలహాలను అందచేశారు.

జయంతిలో విషాదం

విద్యుత్‌షాక్‌తో ఇద్దరి మృతి

విశాలాంధ్ర-వీరులపాడు: మండలంలోని జయంతి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రెండు రోజుల వ్యవధిలో ఇద్దరు విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందడంతో గ్రామమంతా శోకసంద్రంలో మునిగిపోయింది. వివరాల్లోకి వెళితే, మంగళవారం ఉదయం విద్యుత్ మరమ్మతులు చేస్తుండగా లైన్‌మెన్ నాగేశ్వరరావునాయక్ విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన తెలిసిందే.. ఈ విషాదం నుంచి గ్రామస్తులు తేరుకోకముందే, బుధవారం మరో ఘోరం చోటుచేసుకుంది. జయంతి గ్రామంలో వల్లిబోయిన గోపి అనే యువకుడు విద్యుత్ ఘాతానికి మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పిడుగుపాటుకు గేదెల మృతి

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఐనంపూడిలో మంగళవారం రాత్రి పిడుగుపాటుకు 2 గేదెలు 1 ఎద్దు మృతి చెందగా మిగిలిన పశువులకు తీవ్ర గాయాలయ్యాయని యజమాని కొల్లి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గేదేల చావిడిలోని మూడు గేదలు దూడ రెండు ఎద్దుల ఉండగా పిడుగుపాటుకు చావిడి కాలిపోతుండగా దానిలోని రెండు గేదెలు దూడ, ఎద్దు మృతి చెందగా మరొక గెదే, ఎద్దుకి తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. సమాచారం అందుకున్న పశువైద్యాధికారి డాక్టర్ వెంకటేష్, ఎ.డి డాక్టర్ శశికుమార్ ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతి చెందిన పశువులకు పోస్ట్‌మార్టం నిర్వహించి, గాయాలయ వాటికి చికిత్స అందించారు. పశువుల మృతికి నష్టం రూ.3.5 లక్షలు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు లింగమనేని బాబురావు రాజులపాటి రామాంజనేయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర -పమిడిముక్కల: బాల బాలికలు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని తమ జీవితం నాశనం చేసుకోకూడదని ఐసిడిఎస్ సూపర్ వైజర్ బి ఉష అన్నారు. బుధవారం విద్యార్థులు చే డ్రగ్స్ వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్టం జిల్లా ని మారకద్రవ్య రహితంగా మార్చాల్సిన శక్తి విద్యార్థులకు ఉందని దానిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీడీ ఈవీ నారాయణ అంగన్వాడిని సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకటన

(ఒరిజనల్ విక్రయ దస్తావేజు నెం. 3676/2005, లింకు విక్రయ దస్తావేజు నెం. 3119/2001, ఎస్.ఆర్.ఓ. ఇబ్రహీంపట్నం రిజిష్టరు కాబడినవి - పోయినవి)

యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు, గాంధీ కాలనీ, వెంగయ్యగూడెం, డోర్ నెం.2-13-06 కాపురస్తులైన **దొడ్డా రమేష్ గారి భార్య దొడ్డా నాగలక్ష్మి** అనే నా క్లయింట్ తరపున సంజాయిషీ పొంది తెలియపర్చునది ఏమనగా నా క్లయింట్ వారి తల్లిగారైన మలిరెడ్డి వీరవెంకట నాగిరెడ్డి గారి భార్య మలిరెడ్డి విజయలక్ష్మి గారు **24-06-2005**వ తేదీన కూడూరు పోస్టు కాపురస్తులు (లేటు) **ఉప్పాల వెంకటేశ్వరరావు గారి కుమారుడు ఉప్పాల రామప్రసాద్** గారి వలన విక్రయ దస్తావేజు ద్వారా క్రయం పొంది, దానిని ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయంలో **డాక్యుమెంటు నెం.3676/2005**రుగా రిజిష్టరు కాబడిన స్థిరాస్తి అనగా ఇబ్రహీంపట్నం మండలం, తుమ్మలపాలెం గ్రామ పంచాయితీ, తుమ్మలపాలెం గ్రామంలో గల రీ. సర్వే నెం. 12/1ఎ, 12/1బిర్లు దాఖలా ప్లాటు నెం.58,59, 71, 72ర్లు దాఖలా చ.గ. 888. 88లు స్థిరాస్తి ఖాళీనివేశన స్థలమును స్వాధీన పర్చుకొని, అనుభవిస్తూ నా క్లయింట్ వారి తల్లిగారైన **ది.20-07-2020**వ తేదీన మరియు నా క్లయింట్ తండ్రిగారైన మలిరెడ్డి వీర వెంకట నాగిరెడ్డి గారు **ది.21-07-2017**వ తేదీన స్వర్గస్తులైనారు, వారి యిద్దరి మరణానంతరం హిందూ వారసత్వ చట్టరీత్యా ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని నా క్లయింట్ స్వాధీన పర్చుకొని అనుభవిస్తూ యున్న స్థిరాస్తికి హద్దులు: తూర్పు :పంచాయితీ రోడ్డు అ.80.0లు, దక్షిణం ప్లాటు నెం. 70, 60ర్లు దాఖలా పంచపర్వాల వెంకట హరనాధ బాబురావు మరియు వల్లమూడి కోటేశ్వరరావు గార్ల స్థలములు అ. 100.0లు, పడమర: పంచాయితీ రోడ్డు అ.800లు, ఉత్తరం: ప్లాటు నెం.57, 73ర్లు **చింతపల్లి వెంకట పూర్ణకుటుంబరావు** గారి స్థలం అ. 100.0లు. ఈ నాలుగు హద్దుల మధ్య చ.గ.888.88లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము యిందలి యావత్తు యాజమెంటులతో అనుభవిస్తూ యున్నారు. అయితే పై స్థిరాస్తికి సంబంధించిన ఒరిజనల్ విక్రయ **దస్తావేజు** నెం. **3676/2005** మరియు దాని **లింకు విక్రయ దాక్యుమెంటు** నెం. **3119/2001,** ఎస్.ఆర్.ఓ. ఇబ్రహీంపట్నం నందు రిజిష్టరు కాబడినవి పోయినవి. ఈ పై స్థిరాస్తికి సంబంధించిన దాక్యుమెంటును ఎక్కడా డిపాజిట్ చేసి యుండలేదనిన్నీ, డిపాజిట్ ఆఫ్ టైటిల్‌డీడ్స్ ఎవ్వరికి హామీ యిచ్చి యుండలేదనియు, ఏ విధమైన బాకీలు తీసుకొని యుండలేదనియు తెలియపర్చడమైనది నా క్లయింట్ ఈ స్థిరాస్తిని యితరులకు విక్రయించుటకు పూర్తి అధికారములు కలిగి యున్నారు. ఒకవేళ ఎవరికైనా పై డాక్యుమెంట్లు దొరికిన యెడల వాటిని ఈ క్రింది చూపబడిన చిరునామాలో గాని లేదా లేక స్వయంగా గాని అప్పగించగలరు మరియు అలాగాక పై వాటిని ఎవరైనా దుర్వినియోగం చేసిన అవి యిందు మూలంగా చెల్లనేరవు మరియు నా క్లయింట్‌ను ఏ విధంగాను బైండ్ చేయజాలవు. ఒకవేళ ఎవరికైనా ఈ ఆస్తిపై ఎలాంటి ఆక్షేపణలు వున్నయెడల, ఈ తేది లగాయితు 7 రోజులలో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు. కావున ఆ తదుపరి వచ్చు ఫిర్యాదులు క్లయింట్‌ను ఏ విధంగాను బైండ్ చేయజాలవని యిందు మూలముగా తెలియపర్చుచున్నాను.

G. SIVA PRASADA RAJU
B.Com., B.L.,
ADVOCATE & NOTARY
Regd.No: 5758
23-5-6, Vandanapu Vari Street,
Satyanarayanapuram, VIJAYAWADA - 520 011.
Cell : 99480 84840

గుర్రపుడెక్కను వెంటనే తొలగించాలి

ఏపీ రైతు సంఘం డిమాండ్

విశాలాంధ్ర- చల్లపల్లి : గుండేరు వంతెన వద్ద పేరుకుపోయిన గుర్రపుడెక్కను వెంటనే తొలగించి నీట మునిగిన పంట పొలాలను కాపాడాలని ఆంధ్రప్రదేశ్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గత రాత్రి కురిసిన భారీ వర్షానికి నీట మునిగిన పొలాలను రైతు సంఘం, సిపిఐ నాయకులు బుధవారం సందర్శించి రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చల్లపల్లి మండల పరిధిలోని మాజేరులో నాయకులు మాట్లాడుతూ చిన్న కల్లేపల్లి, వక్కలగడ్డ, మంగళాపురం, భోగిరెడ్డిపల్లి, మాజేరు ప్రాంతాలలో నీట మరిగిన పంట పొలాలను పరిశీలించామని గుండెరు వంతెన వద్ద గుర్రపు డెక్క పెనవేసుకుపోవడంతో నీరు కదిలే పరిస్థితి లేక చేలన్ని నీట మునిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గుర్రపుడెక్కను తొలగించి రైతులను కాపాడాలని కోరారు. యూరియా కొరతతో అల్లాడుతున్న రైతాంగానికి నీట మునిగిన పొలాలకు అదనపు యూరియా కావాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వెలబుచ్చారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతాంగాన్ని కాపాడవలసిన బాధ్యత ఉందన్నారు. యుద్ధ ప్రాతిపదికన గుండేరు వంతెన వద్ద ఉన్న గుర్రపు డెక్కను తొలగించాలని డిమాండ్ చేశారు. గుర్రపు డెక్క తొలగించకుంటే గుండేరు ఆయకట్టన ఉన్న రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి ఉందన్నారు. గుండెరు డ్రైన్ ఎగదట్టటం వల్ల పంటలన్నీ నీట మునిగిపోయాయని తెలిపారు. రైతాంగ బాధలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ సంఘం తరపున విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామారావు, నియోజకవర్గ కార్యదర్శి వేమూరి రత్నగిరి రావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అద్దాడ ప్రసాద్ బాబు, రైతు నాయకులు చంద్ర సుబ్బారావు నాయకులు సిద్ధాబత్తుల వాసు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

విశాలాంధ్ర-బంటుమిల్లి :- డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించి దేశ ప్రగతికి సోపానలుగా నిలుద్దామని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. జగన్మోహన్‌రావు అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం బంటుమిల్లి ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్త సారధ్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ డ్రగ్స్ మరణానికి దారితీస్తుందని, దేశ భవిష్యత్తు యువత మీద ఆధారపడి ఉంది. కాబట్టి వారు డ్రగ్స్ రహితంగా వారి జీవితాలు మార్చుకోవాలని' విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఎక్సైజ్ సీఐ వై.జీ.వి .రమణ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువత ముఖ్యపాత్ర వహించాలని, మన ఆంధ్రప్రదేశ్ కలలను సాకారం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.దేవ జయరాజు, ఆర్ హిమాలినీ దేవి, డాక్టర్ ఎస్ సత్యరాజేష్, రామారావు, జ్యోత్స్న, చలం ప్రసాద్, రత్న తదితరులు పాల్గొన్నారు.

గుర్రపు డెక్కను తొలగించండి

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ మండలం కాజ శివారుసుబేదార్ చెరువు ప్రాంతంలో రైతులను నష్టేట ముంచేందుకు మేటేసిన గుర్రపు డెక్క తొలగించి ఆదుకోవాలని ఆ గ్రామ ఉప సర్పంచ్, వైసీపీ రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి మండ శ్రీనివాసరెడ్డి బుధవారం కోరారు. అయినంపూడి డ్రైన్ఎం ఎంపల్లె నుంచి సుబేదార్ చెరువు వరకు దరిదాపు అర కిలోమీటర్ పైగా గుర్రపు డెక్క అల్లుకుపోవటంతో పల్లపుపొలాలలో మురుగుపోయే మార్గం లేక అధిక వర్షాలతో పొలాలు ముంపు పాలయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

నీట మునిగిన వరి పొలాలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని వరి పొలాలు నీట మునిగాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. వానపాముల, మహేశ్వరపురం, పెదపారుపూడి, తదితర గ్రామాలలో నాటు వేసిన వరి పొలాలు నీట మునిగిన విషయం మండల వ్యవసాయాధికారి ఆంజనేయ రావును వివరణ కోరగా వర్షా ప్రభావం అధికంగా ఉండటం వలన పొలాల్లో నీరు నిలిచిందని అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో వరి పొలాలలో ఉన్న నీటిని బయటకు పంపే ప్రయత్నం చేయాలని నీట మునిగిన పొలాల రైతులకు ఏవో సూచించారు.

రైతుల వేధిస్తున్న యూరియా

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ మండలంలో గల తొమ్మిది పిఏసిఎస్ సొసైటీలలోఏడుసొసైటీల ద్వారా అరకొరగా పంపిణీ చేస్తున్న యూరియా రైతుల అవసరాలు తీర్చలేక పోతోంది ఎకరానికి అరకట్టచొప్పున జరుగుతున్న పంపిణీ పై రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇది తీసుకోవడానికి కూడా పట్టాదారువాస్ పుస్తకం, ఆధార్ కార్డు, శిస్తురసీదులు లాంటివలు ఆంక్షలువిధించడంపట్ల రైతులు ఆగ్రహావేశాలు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. యూరియా కష్టాలు తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు

వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయం

విశాలాంధ్ర-కూచిపూడి : బంగాళాఖాతంలో పడిన వాయు' గండం'తో మంగళవారం రాత్రి నుంచి తెల్లవార్లు కురిసిన సుమారు 6 సెంటీమీటర్ల వర్షంతో పల్లపుప్రాంతాలు జలమయమయ్యాయి. దీనికి తోడు గాలులు కూడా వీచటంతో అయ్యంకి విద్యుత్ సబ్-స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలకు ఏర్పడింది. మొవ్వ మండలంలోని ప్రధాన రహదారులపై నీరు చేరింది. మండలంలోని పెదపూడి జగనన్న కాలనీ లో ఇండ్ల చుట్టూ నీరుచేరిదోమలకు నిలయంగా మారాయి.

మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-గన్నవరం : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అంగన్వాడి సూపర్వైజర్ నాగ పద్మావతి తెలిపారు బుధవారం మండలంలోని ముస్తాబాద్ గ్రామంలో జడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు మత్తుపదార్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు అయితే విద్యతో పాటు జీవితాలు ఆరోగ్యం నాశనం అవుతాయని ప్రతి విద్యార్థి చదువు మీద దృష్టి పెట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం అంగన్వాడీ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మండలంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు దొండపాటి శివాజీ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా పెదపారుపూడి గ్రామ వీధులలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి "మాతరం మాతరం వందేమాతరం భారత మాత కి జై" అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బిజెపి మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ లక్ష్మీనారాయణ (గాంధీ) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి మోర్చా జిల్లా అధ్యక్షుడు పోలన అశోక్ కుమార్, ప్రోగ్రామ్ ఇన్చార్జి రామకృష్ణ, బిజెపి నందివాడ మండల అధ్యక్షుడు వాసుపల్లి రాంప్రసాద్, పామర్రు నియోజకవర్గం సోషల్ మీడియా ఇన్చార్జ్ నడ విక్టర్ పాల్, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ కాళ్ళ రామిరెడ్డి పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ అభివృద్ధికి చర్యలు : ఎమ్మెల్యే వెనిగండ్ల

విశాలాంధ్ర - గుడివాడ : అత్యవసర సమస్యగా గుడివాడ బస్టాండ్ అభివృద్ధికి చర్యలు తీసుకోవాల ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. బుధవారం బస్టాండ్‌ను ఎమ్మెల్యే వెనిగండ్ల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న కుండపోతుగా కురిసిన భారీ వర్షానికి సామర్థ్యానికి అనుగుణంగా డ్రైన్లలో నీరు ప్రవహిస్తూ ఉండడంతో గతంలో మాదిరి రోడ్లపై నీళ్ల నిలవడం లేదన్నారు. వర్షం కురిసినప్పుడల్లా తనకు ముందుగా బస్టాండ్ గుర్తుకు వస్తుందన్నారు. బస్టాండ్ దుస్థితిని ఎంపి బాలసౌరి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావులకు తీసుకువెళ్లి ప్రజల కష్టాలను వివరించానన్నారు. బస్సుల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రజల సమస్యల తాత్కాలిక పరిష్కారానికి ముందుగా ఫ్లాట్ ఫామ్స్ నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, నాయకులు చేకూరు జగన్మోహనరావు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ శాయన పుష్పవతి, మున్సిపల్ ఎం.ఈ ప్రసాద్, డిఐ సతీష్, డిపో మేనేజర్ రాజేష్, టూటౌన్ సీఐ హనీష్, అధికారులు, పాల్గొన్నారు.

నిలిచిన పింఛన్‌తో ఆందోళన

విశాలాంధ్ర, విస్సన్నపేట : రాష్ట్రప్రభుత్వం ప్రతి నెలా ఒకటవ తేదీ పొద్దునే లబ్దిదారులకు పింఛను ఇస్తున్నట్లు ప్రచారం చేస్తుండగా, వందల సంఖ్యలో నేటికీ పింఛను అందని దివ్యాంగులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. పింఛను పొందుతున్న లబ్దిదారుల్లో అనర్హులు పెద్దసంఖ్యలో ఉన్నారంటూ ప్రభుత్వం గతంలో ప్రకటించింది. సదరన్ ద్వారా రీవెరిఫికేషన్ చేయించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక చేపట్టినట్లు తెలిపారు.

మండలపరిషత్తు సమావేశం వాయిదా

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో బుధవారం నిర్వహించ తలపెట్టిన మండలపరిషత్తు సర్వసభ్య సమావేశం వాయిదా పడినట్లు అధికారులు ప్రకటించారు. సమావేశ సమయానికి అధ్యక్షత వహించాల్సిన ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి, కొన్ని శాఖల అధికారులు, ఎంపీడీవో సిహెచ్.ప్రసాద్, తహశీల్దారు కె.లక్ష్మీకల్యాణి మాత్రమే హాజరయ్యారు. మొకుబడిగా తాతకుంట్ల, మారేమండ సర్పంచులు వెంకటేశ్వరరావు, శ్రీరామచంద్ర, మండల పరిషత్తు కోఆప్షన్ సభ్యుడు జాఫర్‌బాబా హాజరయ్యారు. జాఫర్ బాబా సమావేశం ఆరంభానికి ముందే గాంధీబొమ్మ సెంటర్‌లో ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైన్ ఆక్రమించిన వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయగా, అధికారులు ఆర్. అండ్.బి. అధికారులకు సర్వే చేయించి, మార్కింగ్ ఇవ్వాలని లేఖ రాయాలని ఈవో హరికృష్ణకుమార్‌కు సూచించారు. కోరం లేనందున సమావేశం వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

వేధిస్తున్న యూరియా కొరత

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం మండలం బీబీ గూడెంలో సొసైటీలో యూరియా పంపిణీ చేస్తున్నారని తెలపడంతో రైతులు వేగంగా వెళ్లి క్యూ లైన్ లో ఆరు గంటలు నిలబడితే రైతుకు రెండు బస్తాలు మాత్రమే ఇచ్చారు ఖరీఫ్ పంట వేసి 15 రోజులు కావస్తున్న యూరియా కొరత వలన ఎలా పండించాలో రైతులు ఆందోళన చెందుతున్నారు. సకాలంలో రైతులు ఎరువులు పంపిణీ చేయలేని ప్రభుత్వం అని రైతులు విమర్శించారు.బయట మార్కెట్లో 260 రూపాయల బస్తా రేటు ప్రైవేట్ మార్కెట్లో 360 అధిక ధరకు అమ్ముతున్నారని రైతులు తెలిపారు.ప్రభుత్వం అధికారులు ఏరియా కొరత లేకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

సీపీఐ రాష్ట్రమహాసభలను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) నాటి నుండి నేటి వరకు నిరంతరం పేదప్రజల పక్షాన నిలబడి పోరాడుతూ 100 సంవత్సరాలుగా పూర్తి చేసుకుందని సీపీఐ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు అన్నారు. బుధవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఒంగోలులో నిర్వహించనున్న సీపీఐ రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్లను పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంగోలులో ఈ నెల 20నుంచి 24వ తేదీ వరకు సీపీఐ రాష్ట్ర 28వ మహా సభలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శతజయంతి సంద ర్భంగా ఒంగోలులో జరిగే సీపీఐ రాష్ట్ర మహాసభలకు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందన్నారు. పేదల పక్షాన నిలబడేది ఎర్రజెండా పార్టీ మాత్రమే అని ఆయన కొనియాడారు. అన్ని వర్గాల కుల లకు, రాజకీయ పార్టీల అతీతంగా సమస్యలను పోరాటంలో ముందుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో బెదిరింపులకు బెదరకుండా ధైర్యంగా సమస్యలను పరిష్కరించుకుంటూ పోతూ ప్రజల వద్ద ఒక మంచి గుర్తింపు పొందిన పార్టీ సీపీఐ అన్నారు. విద్య, వైద్య, కూడు, గుడ్డ తదితర అవసరాలు గల పేద ప్రజలకు సమకూర్చ టంలో సీపీఐ పార్టీ ఇప్పటికీ కూడా ఎనలేని కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. దేశంలో ఒడిదొడుకులున్నా, యుద్ధాలు జరిగిన అన్నింటినీ తట్టుకొని నిలబడి అభివృద్ధిబాటలో పయనిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో చంద్రబాబు పాలనలో పారదర్శకత లోపించిందన్నారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శి బొంతా ధనరాజ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, ఏఐటీ యూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, వేలూరు గ్రామ కార్యదర్శి ఎలిక శ్రీనివాస రావు, బొంతా కోటేశ్వరరావు, సయ్యద్ నానా, షేక్ నన్నే, సోటుపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ సత్తెనపల్లి పట్టణ కార్యదర్శిగా 'వల్లెం'

విశాలాంధ్ర-సత్తెనపల్లి: సీపీఐ సత్తెనపల్లి పట్టణ కార్యదర్శిగా వల్లెం లక్ష్మీ చెన్నకేశవరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీవరప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలోఈ మేరకు లక్ష్మీ చెన్నకేశవరావును పట్టణ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి సత్తెన పల్లి నియోజకవర్గ కార్యదర్శిగా ప్రస్తుతం కొనసాగుతున్న ఆయనను పట్టణ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. సీనియర్ జర్నలిస్టుగా, సినీ, నాటక కళారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న లక్ష్మీ చెన్నకేశవరావును సత్తెనపల్లి పట్టణ సీపీఐ కార్యదర్శిగా ఎన్నుకోవడం పట్ల సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, పల్నాడు జిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ప్రధాన కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ, సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, సత్తెనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ఎం.రమేష్, ఏఐటీయూసీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో లక్ష్మీ చెన్నకేశవరావు మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. లక్ష్మీ చెన్నకేశవరావు మాట్లాడుతూ సీపీఐ సత్తెనపల్లి పట్టణ కార్యదర్శిగా తనను ఎన్నుకున్న ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. పట్టణంలో పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలియజేశారు.

మద్యం కుంభకోణం దేశంలోనే అతిపెద్ద లిక్కర్ స్కాం

- ఏపీ ఐడీసీ చైర్మన్ దేగల ప్రభాకర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వైసీపీ ప్రభుత్వంలో జరిగిన మద్యం కుంభకోణం దేశంలోనే అతిపెద్ద లిక్కర్ స్కాం అని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. జగన్ రెడ్డి లిక్కర్ స్కాం తీగలాగితే తాడే పల్లి డొంక కదులుతోందని ఎద్దేవా చేశారు. దేశంలో ప్రకంపనలు రేపిన ఢిల్లీ, ఛత్తీస్‌ఘడ్ లిక్కర్ స్కామ్ కంటే 10 రెట్లు ఎక్కువ ఏపీ మద్యం కుంభకోణమని, మద్యం తయారీ కంపెనీలను తమ గుప్పెట్లో పెట్టుకొని, కమీషన్లు ఇచ్చిన కంపెనీలకు మాత్రమే ఆర్డర్లు కట్టబెట్టి కోట్ల రూపాయలు కొల్లగొట్టారని విమర్శించారు. మద్యం కంపెనీల నుంచి కమీషన్లు వసూలు చేయడానికి 7-అంచెల వ్యవస్థను అమలు చేశారని, డిస్టిలరీల నుంచి నగదు రూపంలో ముడుపులు సేకరించి దాచేందుకు మద్యం మాఫియా డెన్‌లను ఏర్పాటు చేశారని ఆరోపించారు. మద్యం మాఫియా దాచిన మొత్తం సొమ్ము బయ టపడితే అట్టపెట్టెలు సరిపోవని, ఈ మద్యం కుంభకోణం లో సూత్రదారులు, పాత్రదారుల ఆస్తులను జప్తు చేసి నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-మాచర్ల:కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజ లకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా 24 గంటలు రెవెన్యూ సేవలను అందుబాటులో ఉండేలా కంట్రోల్ పాయింట్‌ను ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ బి కిరణ్‌కుమార్ తెలిపారు. బుధవారం ఎమ్మార్వో కిరణ్ కుమార్ మాట్లాడుతూ భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాల ధాటికి ఎక్కడైనా అసౌకర్యం ఏర్పడితే వెంటనే సమాచారాన్ని అందించాలన్నారు. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో రోడ్లపై నీళ్ల నిలబడినట్లు ఎస్సీ కాలనీవాసులు సమాచారంపై వెంటనే గ్రామాన్ని సందర్శించి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు.

పొంగిపొర్లిన వాగులు

- రాజధానికి నిలిచిన రాకపోకలు
- పెదపరిమి-నీరుకొండ మధ్య చెరువులను తలపిస్తున్న పంటచేలు

విశాలాంధ్ర-తుళ్లూరు : మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వాగులు పొంగిపొర్లుతున్నాయి. దీంతో రాజధానికి రాకపోకలు నిలిచిపోయాయి. పంటలు నీటమునిగాయి. తాడికొండ మండలంలోని లాం గ్రామం వద్ద ఆర్ అండ్ బీ రోడ్డుపై ఉన్న లో లెవెల్ చప్టా మీదుగా నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. తుళ్లూరు మండలంలోని పెదపరిమి వద్ద కోటేళ్ల వాగు కూడా పొంగి పొర్లుతోంది. ఇక్కడ కూడా లో లెవెల్ చప్టా మీదుగా ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న నీరు పెద్దఎత్తున ప్రవహిస్తోంది. దీంతో రాజధాని అమరావతికి రాకపోకలు నిలిచిపోయాయి. గుంటూరు నుంచి సెక్రటేరియట్, హైకోర్టుకు ఆర్టీసీ బస్సులు రాకపోకలు సాగిస్తాయి. ఉద్యోగులు, కార్మికులు గుంటూరు పరిసర గ్రామాల నుంచి సెక్రటేరియట్, ప్రభుత్వ కార్యాలయాలకు రాకపోకలు సాగిస్తారు. జడ్జీలు, న్యాయవాదులు, సిబ్బంది గుంటూరు నుంచి హైకోర్టుకు లాం, తాడికొండ, పెదపరిమి మీదుగా రాజధానికి వస్తుంటారు. వాగులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తుండడంతోరాజధానికి బస్సుల రాకపోకలు నిలిచిపోయాయి. కొండవీటివాగు, ఇతర వాగుల కారణంగా రాకపోకలు నిలిచిపోవడంతో పాటు పంట చేలల్లోకి నీరు పెద్దఎత్తున చేరింది. భారీవర్షాల కారణంగా కొండవీటి వాగు, కోటేళ్ల వాగు, పెదపరిమి-నెక్కల్లు వాగు పొంగి పెదపరిమి-నీరుకొండ మధ్య పంట చేలల్లోకి పెద్దఎత్తున నీరు చేరి చెరువు లను తలపిస్తున్నాయి. రాయపూడిలో పాల వాగు పొంగి నీరు రోడ్డుపైకి చేరింది.

రాజధాని నిర్మాణ పనులకు ఆటంకం..

భారీ వర్షాలు రాజధాని నిర్మాణ పనులకు ఆటంకం కలిగించాయి. రహదారులు, కొండవీటి వాగు విస్తరణ పనుల్లో భాగంగా తీసిన గుంతల్లోకి వర్షం నీరు చేరింది. నిర్మాణ ప్రదేశం బురదగా ఉండడంతో జేసీబీలతో పని నిర్వహణ కష్టంగా మారింది.

త్రివర్ణ పతాకం స్వేచ్ఛా పోరాటానికి సాక్ష్యం

- సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ రాజకుమారి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మన త్రివర్ణ పతాకం మన దేశ గౌరవం స్వేచ్ఛా పోరాటానికి సాక్ష్యమని అహల్య హాస్పిటల్ డైరెక్టర్, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ శనక్కాయల రాజకుమారి అన్నారు. ఈ మేరకు బుధవారం అహల్య హాస్పిటల్ ప్రాంగణం నందు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజకుమారి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఇంటిపై తిరంగ జెండాను ఎగరవేయడం ద్వారా మన తరతరాలకు దేశభక్తి గురి ంచి తెలిపినోళ్ళ మవుతామన్నారు. సమాజంలో ఐక్యత, సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది, నర్సులు, సాంకేతిక సిబ్బంది, ఇతర ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

రైతులు ఆందోళన చెందొద్దు

విశాలాంధ్ర-తెనాలి : భారీ వర్షాల కారణంగా తెనాలి మండల ంలో నీట మునిగిన పంట పొలాలను జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఐ.నాగేశ్వరరావు పరిశీలించారు. కొలకలూరు, ఖాజీపేట, హాఫ్‌పేట గ్రామాల్లో పర్యటించి రైతులకు పలు సూచ నలు చేశారు. ఎవరూ ఆందోళన చెందవద్దని, పొలాల నుంచి వర్షపు నీరు బయటకు పంపించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. మరో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఏవో సుధీర్‌బాబు, రైతులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్లో హాస్టల్ తనిఖీ

విశాలాంధ్ర-దాచేపల్లి : ఆదర్శ ఉన్నత పాఠశాల,కళాశాల పరిధిలో నడుస్తున్న బాలికల వసతి గృహాన్ని బుధవారం తహశీల్దార్ గోగసాని శ్రీనివాస యాదవ్ సందర్శించారు. నారాయణపురంలోని బీసీ బాలుర వసతి గృహంలో ఇటీవల చోటుచేసుకున్న ఘటన నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. దీనిలో భాగంగానే గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ మంగళవారం దాచేపల్లి వచ్చి ఆ హాస్టల్‌ను సందర్శించి పరిశీలించిన విషయం విదితమే. ఈ క్రమంలోనే తహశీల్దార్ గోగసాని హాస్టల్‌కు వెళ్ళి పరిశీలించారు. సమస్యలు ఏమైనా ఉంటే ఫోన్‌చేయాలని బాలికలను కోరారు.

నీట మునిగిన పంట పొలాలను జవ్వాది పరిశీలన

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరి పరిసరప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల ప్రభావంతో పలు పంట పొలాలు నీట మునిగిపోయాయి. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ పంట పొలాలను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడి పంటలకు కలిగిన నష్టంపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించి నష్ట పరిహారం కోసం ప్రభుత్వానికి నివేదిక సమర్పి స్తామని హామీ ఇచ్చారు. రైతులు తమ పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయని, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. దీనిపై జవ్వాది కిరణ్ చంద్ స్పందిస్తూ కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుందని తెలిపారు. హై లెవెల్ ఛానల్‌కి సంబంధించిన లాకులను ఎత్తి పంట పొలాలలో నిల్వ ఉన్న నీరు బయటకు వెళ్లేందుకు చర్యలు చేపట్టారు. పంట పొలాలు సందర్శించిన వారిలో మండల వ్యవసాయ అధికారిని శైలజ మాదల రమేష్ బాబు, జాలాది సందీప్, నాగళ్ళ రామకృష్ణ, ప్రసాద్, కంచర్ల బుల్లబ్బాయ్, బొర్రా శ్రీకాంత్, ఎల్లయ్య, ఓంకార్, దానియేలు, రత్నరాజు పాల్గొన్నారు.

మట్టి ఖర్చులకు రూ.10 వేలు అందజేత

విశాలాంధ్ర-పెదకాకాని : నంబూరు గ్రామం నుంచి కాజా వెళ్ళు రోడ్డు లో నంబూరు గ్రామం చివర ఉన్న చప్టా దగ్గర రాత్రి కురిసిన వర్ష వరద ఉధృతానికి నంబూరు గ్రామం విజయ భాస్కర్ నగర్ ఏరియాకు చెందిన నేలపాటి భరత్ (14) కొట్టుకుపోయి మరణించాడు. విషయం తెలుసుకున్న పొన్నూరు నియో జకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించారు. సంఘటన దురదృష్టకరమని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకుంటామని హామీఇచ్చారు. బాలుడు మట్టి ఖర్చులు కింద రూ.10 వేలు నంబూరు గ్రామ టీడీపీ పార్టీ అధ్యక్షులు మాకిరెడ్డి జయరామిరెడ్డి, తహసీల్దార్ శ్రీకాంత్ ద్వారా బాలుడు కుటుంబ సభ్యులకు అందజేశారు.

కృష్ణా నదిలో ఇద్దరు యువకులు గల్లంతు

విశాలాంధ్ర-తుళ్లూరు : తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలో మంగళవారం సాయంత్రం విషాద ఘటన చోటుచేసుకుంది. కృష్ణా నదికి వరద నీరు భారీగా చేరుతున్న సమయంలో ఇసుక తోడే డ్రెజర్ స్థానం మార్చేందుకు తాడేపల్లి, సీతానగరం ప్రాంతాలకు చెందిన ముగ్గురు యువకులు నదిలోకి దిగారు. ఈ క్రమంలో పసంగి కామేశ్వరరావు(19), వీర ఉపేంద్ర (22) నీటిలో కొట్టుకుపోయారు. మరో యువకుడు మాత్రం ప్రాణా పాయ స్థితి నుంచి బయటపడ్డాడు. సమాచారం అందు కున్న తుళ్లూరు పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని, గల్లంతైన ఇద్దరిని శోధిస్తున్నారు. నది ఉధృతి ఎక్కువగా ఉండటంతో గాలింపు చర్యలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

కేఎల్‌యూలో ముగిసిన కేఎల్ ఫార్మసీ కళాశాల జాతీయ స్థాయి వర్క్ షాప్

విశాలాంధ్ర-తాడేపల్లి : కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో బుధవారం కేఎల్ ఫార్మసీ కళాశాల జాతీయ స్థాయి వర్క్‌షాప్ (కార్యశాల) ఘనంగా ముగిసింది. ఐసీఎంఆర్, డీహెచ్ఆర్ ఆర్థిక సహకా రంతో ప్రెసిషన్ మెడిసిన్‌ను ముందుకు తీసుకెళ్లడానికి ఫార్మకో జీనోమిక్స్‌పై కేఎల్ ఫార్మసీ కళాశాల రెండు రోజుల జాతీయ స్థాయి కార్యశాల జరిగింది. కెఎల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, భారత ప్రభుత్వం, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీ ఎంఆర్), డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ రీసెర్చ్(డీహెచ్ఆర్) సంయుక్త ఆధ్వర్య ంలో క్లినికల్ ప్రాక్టీస్‌లో ఫార్మాకోజీనోమిక్స్, ఆప్టిమైజింగ్ డ్రగ్ థెరపీ త్రూ పర్సనలైజ్డ్ మెడిసిన్‌పై నిర్వహించిన రెండు రోజుల కార్యశాలకు వివిద దేశాలలోని ఆయా యూనివర్సిటీలకు చెందిన పలువురు ప్రొఫెసర్లు, దేశంలోని పలు యూనివర్సిటీల శాస్త్ర వేత్తలు, ప్రొఫెసర్లు పదుల సంఖ్యలో పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యశాలకు పుదుచ్చేరికి చెందిన జిప్ మెర్ నుంచి డాక్టర్ జయంతి మథయ్యన్ ముఖ్యఅతిథిగా హాజరయి ప్రసంగించారు. మంగళగిరి ఎన్నారై ఆసుపత్రి నుంచి డాక్టర్ జి.శ్రీనివాస్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. డాక్టర్ జయంతి మథయ్యన్ మాట్లాడుతూ రోగుల జన్యు అలంకరణకు అనుగుణంగా ఔషధ చికిత్సను రూపొందించడం ప్రాముఖ్యతను వివరించారు. డ్రగ్ డిస్కవరీ రంగాలలో ప్రస్తుత దోరణులు, భవిష్యత్తు అవకాశాలపైన విద్యార్ధులకు అవగాహన కల్పించారు. డాక్టర్ పి.రణకిషోర్, డాక్టర్ బి.జీవన్ కుమార్ కన్వీనర్లుగా వ్యవహరించగా డాక్టర్ రవికుమార్ చిలుకోటి, డాక్టర్ ఎన్.శ్రావణి, వర్సిటీ ప్రో వైస్ చాన్సులర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎస్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖర రావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నూతన మూల్యాంకన విధానం పునఃపరిశీలించాలి: ఎస్టీయూ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా శాఖ రూపొందించిన నూతన మూల్యాంకన విధానం విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధ్యాయులకు పెనుబారంగా మారి ఇబ్బందులు గురి చేస్తున్న ందున రాష్ట్ర ప్రభుత్వం పునసమీక్షించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కే కోటేశ్వరరావు, రాష్ట్ర డైరీ కన్వీనర్ పోటు శ్రీనివాస రావు కోరారు. బుధవారం పట్టణంలోని ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో వారు మాట్లాడుతూ ఫార్మేట్ అసె స్మెంట్ పరీక్ష పేపర్ ద్వారా నిర్వహించటం దానిని మరల బుక్లెట్‌లో నమోదు చేయించడం మరలా బబ్లింగ్ ప్రక్రియ చేయించడం పూర్తి సమయం వృధా అవుతుందని తెలిపారు. ఎస్‌సీఈఆర్‌టీ వారు ముద్రించిన పుస్తకాలను సకాలంలో పాఠశా లకు చేర్చలేక పోవడం వలన ఆ వివరాలు నమోదు చేసుకోవడా నికి ఒకరోజు పూర్తి టైం సరిపోతుందని వాపోయారు. ప్రశ్నా పత్రాలు మూల్యాంకనం చేసిన తర్వాత మార్కులు రిజిస్టర్,ఆన్‌లైన్‌లో నమోదు చేయవలసి ఉన్నందున ఈ భారాన్ని ఉపాధ్యాయులకు తప్పించాలని కోరారు. ఇప్పటికే అనేక యాప్‌లతో ఇబ్బందులు పడుకున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పరీక్షలు నిర్వహణ ఇబ్బందిగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ బుక్లెట్లను ఉపసం హరించుకోవాలని కోరారు. లేనిచో ఈ బుక్లెట్లు పూర్తి చేయడం బబ్లింగ్ చేయించడం పరీక్షల మార్కులు నమోదు చేయించడం వల్ల బోధనకుందు పడే అవకాశం ఉందని తెలిపారు. ప్రశ్నాపత్రాల తయారీ కూడా విద్యార్థుల స్థాయికి అనుగుణంగా లేవని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాన్ని పరిశీలించి ఈ బుక్లెట్ విధానాన్ని ఉపసంహరించు కోవాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం డిమాండ్ చేస్తుందని తెలిపారు. ఎస్టీయూ పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు పట్టణ ప్రధాన కార్యదర్శి వి జయ ప్రకాష్ పాల్గొన్నారు.

వరద ఉధృతిని పరిశీలించిన సీపీఐ బృందం

విశాలాంధ్ర-పెదకాకాని : గత రాత్రి కురిసిన భారీ వర్షం వలన గుంటూరు నుంచి నంబూరు గ్రామంలోనికి రాకపోకలు నిలిచి పోవడం జరిగింది. విషయం తెలుసుకున్న సీపీఐ సభ్యులు వరద ఉధృతిని పరిశీలించుటకు నంబూరు గ్రామం వెళ్లారు. వరద ఉదృతిని చూసి గ్రామ పరిస్థితిని గమనించటంతో పాటు జగనన్న కాలనీలు నీటమునగటం గమనించటం జరిగింది. వరద విషయమై పెదకా కాని తహశీల్దార్‌తో మాట్లాడుతూ ఇరిగేషన్ అధికారు లతో మాట్లాడి వెంటనే కొత్త కాలువకు వచ్చే నీటిని నిలుపుదల చేయాలని అడుగగా వారు మేము ఇప్పుడు గ్రామంలోనే ఉన్నామని తెలియజేయ డంతో పాటు ఇరిగేషన్ వారికి సమాచారం ఇచ్చి నీటిని నిలుపుదల చేయమని కోరారు. మంగళవారం రాత్రి వర్షం పడటంతో నంబూరు గ్రామం జలదిగ్బం ధంలో ఉందని వరద ఉధృతిని తగ్గించడానికి తగు చర్యలు చేపడుతున్నామని క్రేన్ పిలిపించి వరద ప్రాంతంలో పనులు చేపడుతున్నామని తెలియజేశారు. సీపీఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ కొత్త కాలువ నిండుకుండలాగా ఉందని, ఇప్పటికే పెదకాకాని నుంచి గొల్లముడి రోడ్డులో కాలువ కట్ట తెగి పొలాలపై పడటం జరిగిందని, ఏ క్షణాన్నైనా వర్షం పడితే గతంలో మాదిరి కాలువ కట్టలు మరిన్ని చోట్ల తెగే ప్రమాదం పొంచి ఉందన్నారు. అధికారులు స్పందించి నంబూరు శ్రీనివాస మహల్(పాత సినిమా హాలు) వద్ద కల్వర్టు నిర్మాణం చేపట్టడంతో పాటు జయశంకర్ థియేటర్‌కు వెళ్లే దారిలో కల్వర్టు నిర్మాణం చేపట్టాలని, నాగారప్పమ్మ గుడి వద్ద నుంచి పెనుమూలి పోయే రోడ్డులో గల సప్తలకు కలవట్లు నిర్మించి వరదలు వచ్చినప్పుడు గ్రామం ముంపు నకు గురి అవ్వకుండా నీరు త్వరగా బయటకు వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో నంబూరు సీపీఐ కార్యదర్శి కోసం నాగిరెడ్డి, కొల్లిసుబ్బారెడ్డి, అవుతూ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

అవయవదానం ప్రాణదానంతో సమానం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగా స్థానిక కిమ్స్ శిఖర హాస్పిటల్ గుంటూరు నందు 'అవయవ దానం'పై అవగాహన సదస్సు బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కిమ్స్ శిఖర హాస్పిటల్ గుంటూరు వారు ప్రపంచ అవయవ దాన దినోత్సవం 2025ను 'ఆన్సరింగ్ ది కాల్' అనే థీమ్‌తో నిర్వహించారు. కిమ్స్ శిఖర హాస్పిటల్ వైద్య బృందం అవయవ దానం ప్రాముఖ్యత సమాజంపై దాని ప్రభావం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్ చిట్టెం లక్ష్మణరావు, డాక్టర్ విష్ణు ప్రసాద్, డాక్టర్ సూపర ప్రదీప్ కుమార్ రెడ్డి, డాక్టర్ ప్రతాప్ మౌళి, డాక్టర్ శరత్ చంద్రలు మాట్లాడుతూ అవయవ దానం ప్రాణదానంతో సమానమన్నారు. అవయదానం చేయడం అనేది మరణించిన తిరిగి జీవించడం అని, అవయవ దానం ద్వారా మరొకరికి జీవితాన్ని ఇవ్వడం.. ఒక వ్యక్తి అవయవదానం వల్ల సుమారు ఎనిమిది మంది ప్రాణాలను కాపాడవచ్చున్నారు. అవయవాలను కేవలం దానం ద్వారా మాత్రమే సమకూర్చుకోగలమే కానీ ఎన్ని కోట్లు ఖర్చు చేసినా అవయవాలను సృష్టించలేమని చెప్పారు. కిమ్స్ శిఖర హాస్పిటల్ నందు అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయని, అవయవ దానం చేయదలచిన వారు జీవన్ ధాన్ పోర్టల్‌లో తమ పేరు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని కిమ్స్ శిఖర హాస్పిటల్ వైద్యుల బృందం తెలియజేశారు.

పొంగుతున్న వాగులు

విశాలాంధ్ర-యడ్లపాడు : మంగళవారం రాత్రి నుంచి కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలకు మండలంలోని వాగులు పొంగుతున్నాయి. వర్షాలకు రైతన్నలు ఒకవైపు సంతోషిస్తున్నా మరోవైపు వాగులు పెరగడం ఆందోళనగా మారింది. మండలంలోని సొలస కొత్త సొలస గ్రామాల మధ్య నక్క వాగు బుధవారం ఉదయానికి పొంగడంతో సదరు రోడ్డుపై రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలోని ప్రధానవాగు అయిన నక్క వాగు 16వ నెంబర్ జాతీయ రహదారి వద్ద ఉధృతి పెరుగుతూ ఉండటం కొంత ఆందోళనగా మారింది. వాగు పొంగితే సమీపంలోని పొలాలు నీట మునుగుతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

DACHEPALLI NAGAR PANCHAYAT

E-Procurement Notice

Tender Notice No.61/2025-26/E1, Dt : 12-08-2025

1	15TH FC and General Funds/Special Grant No. of Works/ Value	26 Nos/Rs.168.35 lakhs
2	Bid Document Download Starting Date & Time	13-08-2025 at 11:30 A.M
3	Bid Document Download End Date & Time	28-08-2025 at 04:00 P.M
4	Bid Submission Closing Date & Time	28-08-2025 at 05:00 P.M
5	Commercial Bid Opening Date & Time	28-08-2025 at 05:10 P.M

E-Tender Website: http//tender.apeprocurement.gov.in/

E-Mail ID for clarifications / Communication: commrdachepallinp@gmail.com

Sd/- G. Venkateswarlu, Commissioner,
Dachepalli Nagara Panchayat : DACHEPALLI

KALLAM TEXTILES LIMITED

CIN-L18100AP1992PLC013860
NH-5, Chowdavaram, GUNTUR - 522 019.
Ph: 0863 - 2344010, 16 Fax: 0863-2344000,
E-mail Ids : corp@kallamtextiles.in & accsp@kallamtextiles.in
GSTIN: 37AAACK9363M1ZY

EXTRACT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED 30th JUNE, 2025 (Rs. in Lakhs)

PARTICULARS	Quarter Ended			Year Ended
	30.06.2025	31.03.2025	30.06.2024	31.03.2025
	(Unaudited)	(Audited) (Refer Note No.6)	(Unaudited)	(Audited)
Total income from operations (net)	4879.77	6487.49	5607.60	25670.85
Net Profit / (Loss) for the period (Before tax, exceptional and extraordinary items)	(1784.40)	(1345.08)	(1448.39)	(6425.07)
Net Profit / (Loss) for the period (Before tax and after exceptional and extraordinary items)	(1784.40)	(1340.30)	(1448.39)	(7182.66)
Net Profit / (Loss) for the period (After tax and after exceptional and extraordinary items)	(1796.74)	(883.34)	(937.01)	(4736.96)
Total Comprehensive income / (Loss) for the period (includes profit after tax and other comprehensive income net of tax)	(1784.40)	(848.82)	(924.67)	(4678.91)
Equity Share Capital	1056.21	1056.21	1056.21	1056.21
Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet of previous year)				(747.07)
Earnings Per Share (EPS) (of 2/- each)				
a) Basic & Diluted EPS before extraordinary items	(3.40)	(1.67)	(1.77)	(8.97)
b) Basic & Diluted EPS after extraordinary items	(3.40)	(1.67)	(1.77)	(8.97)

Note: The above mentioned results are an extract of the detailed format of audited Financial Results for the Quarter ended 30th June, 2025 filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of unaudited Financial Results for Quarter ended 30th June, 2025 are available on the Stock Exchange website. (www.bseindia.com) and the Company's Website (www.ksml.in)

Place : Chowdavaram
Date : 13-08-2025

For Kallam Textiles Limited
Sd/- P. Venkateswara Reddy
(Managing Director)
DIN : 00018677

మహారాజశ్రీ తెనాలి 2వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోరులో
O.S. No. 68 / 2024

బిట్వీన్ :
వెలివేల రాజేష్ ...వాది.
మరియు
కొప్పరాజు రామకృష్ణ ...ప్రతివాది.

To,
కొప్పరాజు రామకృష్ణ, S/o.వెంకటేశ్వరరావు చింతలపూడి గ్రామం, దుగ్గిరాల(మం), గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టు మరియు పోస్టు ద్వారాను సమన్లు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తము శ్రీ కోర్టువారు అర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది.29/08/2025నకు వాయిదావేసియున్నారు. సదరు వాయిదారోజు ఉ॥గం॥ 10:30ని॥లకు మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ అక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
వాయిదా తేదీ : 29/08/2025.

బొల్లిముంత విజయకుమార్, వాది తరపు అడ్వకేట్
తెనాలి. సెల్ నెం: 9347653788

LOSS OF PASSPORT

I, **KANIDARAPU NAGA MALLESWARARAO** S/o. **KANIDARAPU APPARAO**, resident of Door No:4/D3/2, Lakshmipuram, Nagulapadu Village, Katrapadu Post, Pedanandipadu Mandal, Guntur District, A.P. I lost my original **Passport No.B3605319** (Issued on 08-06-2001 expiry on 07-06-2011 at Hyderabad) while I was traveling from Nagulapadu to Pedanandipadu on 02-08-2025. If anybody finds it, please inform me throught **cont: 7540071633**.

CHANGE OF NAME

I, **MALLAVARAPU MADAVI RANI** (Old Name), W/o. **MALLAVARAPU AMALIN RAJU**, Resident of Door No: 4-6-188/3, Tyaga Raju Street, Hanumaiah Nagar, Guntur, Guntur District - 522002, Andhra Pradesh. I have changed my name as **MALLAVARAPU MADHAVI RANI** (New Name) W/o. **MALLAVARAPU AMALIN RAJU**. Hereafter my name is known as **MALLAVARAPU MADHAVI RANI** (New Name) W/o. **MALLAVARAPU AMALIN RAJU.**

CHANGE OF NAME & SURNAME

I, **SYED PARIHANA** (Old Name), W/o. **SHAIK AJAMTULLA,** Resident of Door No: 131-7-1571, Flat No:407, Srikara Residency, Near Bhashyam Titanic Campus, Teachers Colony, Gorantla, Guntur - 522034, Guntur District, Andhra Pradesh. I have changed my name (included surname also) as **SHAIK FARAHANA** (New Name), W/o. **SHAIK AJAMTULLA**. Hereafter my name (included surname also) is known as **SHAIK FARAHANA** (New Name), W/o. **SHAIK AJAMTULLA.**

CHANGE OF NAME

I, **SHAIK AJAMTULLAH** (Old Name), S/o. (Late) SHAIK SUBANI, Resident of Door No: 131-7-1571, Flat No:407, Srikara Residency, Gorantla Inner Ring Road, Near Bhashyam Titanic Campus, Guntur - 522034, Guntur District, Andhra Pradesh. I have changed my name as **SHAIK AJAMTULLA** (New Name), S/o. (Late) **SHAIK SUBANI.** Hereafter my name is known as **SHAIK AJAMTULLA** (New Name), S/o. (Late) **SHAIK SUBANI.**

మంగళగిరి నియోజకవర్గంలో నారా బ్రాహ్మణి పర్యటన

విశాలాంధ్ర-మంగళగిరి : విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి బుధవారం మంగళగిరి నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించారు. ముందుగా మంగళగిరి పట్టణం గోలివారి వీధిలో దామర్ల వేణు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మీ శారీస్ అండ్ డ్రెస్ మెటీరియల్స్ షోరూమ్‌ను నారా బ్రాహ్మణి దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మితో కలిసి ప్రారంభించారు. చేనేత వస్త్రాల డిజైన్లు, మద్దతు విధానాలపై నిర్వాహకులతో చర్చించి, చేనేత రంగ పునరుజ్జీవనానికి లోకేష్ కట్టుబడి ఉన్నారని నారా బ్రాహ్మణి తెలిపారు. అనంతరం చేనేత చీరను కొనుగోలు చేశారు. తరువాత కాజ గ్రామంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఈడబ్ల్యూఎస్ సహకారంతో నడుస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని నారా బ్రాహ్మణి సందర్శించారు. శిక్షణపొందుతున్న మహిళలతో మాట్లాడి, వారు తయారు చేసిన వస్త్రాలను పరిశీలించారు. మంగళగిరి ఎస్‌ఎల్‌ఎన్ కాలనీలో రూ.1.06 కోట్లతో అభివృద్ధి చేసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పార్క్‌ను నారా బ్రాహ్మణి సందర్శించి సదుపాయాలను పరిశీలించారు. పర్యటనలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అత్యాధునిక శాస్త్ర విజ్ఞానం వినియోగానికి అంతరిక్ష జ్ఞానం దోహదం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : మానవుడు అత్యాధునిక శాస్త్ర విజ్ఞానం వినియోగించుకోవడానికి కారణం అంతరిక్ష జ్ఞానమని మాజీ శాస్త్రవేత్త చందు సాంబశివ రావు అన్నారు. అంతరిక్ష పరిశోధనల్లో భారత్ విజయం సాధిస్తుందంటే అందుకు ముఖ్య కారకుడు విక్రమ్ సారా భాయి అని ఆయన అన్నారు. ఇస్రో వ్యవస్థాపక దినోత్సవం, విక్రమ్ సారాభాయి జయంతిని పురస్కరించుకుని చిల్డ్రన్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు జి.శాంతమూర్తి ఆధ్వర్యంలో గతవారం రోజులుగా అంతర్జాల సదస్సులు నిర్వహించారు. ముగింపు సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన చందు సాంబశివరావు మాట్లాడుతూ ఇటీవల ఇస్రో, నాసాలు సంయుక్తంగా ప్రయోగించిన నిసార్ భూవాతావరణంలోని మార్పులను, విపత్తులను, హిమనీనదుల స్థితిగతులను, భూ ప్రకంపనలను మరింత ఖచ్చితత్వంతో సమాచారం అందించగలదని అన్నారు. మీ ప్రాంతంలో పిడుగులు పడే అవకాశం ఉందంటూ ప్రకృతి విపత్తుల నియంత్రణ సంస్థ నుంచి సెల్‌ఫోన్‌లకు సమాచారం రావడం అంతరిక్ష ప్రయోగాల ప్రత్యక్ష రుజువు అన్నారు.

వినుకొండ ఫోటోగ్రాఫర్‌కు గోల్డ్ మెడల్

విశాలాంధ్ర-వినుకొండ : నేషనల్ లెవెల్ ఫోటోగ్రఫీ పోటీలలో గోల్డ్‌మెడల్, 3వ ప్లేస్‌అవార్డ్, క్యాష్ అవార్డుకు ఎంపికైన వంగపల్లి బ్రహ్మయ్య, ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్, ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఆగస్టు 19న ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవం సంధర్భంగా 186వ వరల్డ్ ఫోటోగ్రఫీ డే కాంటెస్ట్ నిర్వహించనున్నారు. ఈ కాంటెస్ట్‌లో ఫోటో ట్రావెల్ విభాగంలో వంగపల్లి బ్రహ్మయ్య తీసిన ప్రకాశం జిల్లా త్రిపురాంతకం "రథోత్సవం" ఫోటో అవార్డుకి ఎంపికైంది. ఈ నెల 18వ తారీకు ఉదయం 11 గం.కు విజయవాడలో బాలోత్సవ భవన్‌లో డా॥నుకసాని బాలాజీ చైర్మన్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ ర్. మల్లికార్జునరావు, డైరెక్టర్ & సి.ఇ.ఓ అం.ప్ర.సృజనాత్మక సంస్కృతి సమితి వారిచే ఈ అవార్డును అందుకోనున్నారు. ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా చైర్మన్ గ్రాండ్ మాస్టర్ తమ్మా శ్రీనివాసరెడ్డి ఎఫ్‌ఆర్‌పిఎస్‌కి వంగపల్లి బ్రహ్మయ్య కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి

- మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ తులసీరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భారతదేశ వ్యాప్తంగా నేడు అమల్లో ఉన్న ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని, తద్వారా వ్యవసాయ రంగం అభివృద్ధి చెంది సంపద సృష్టి జరుగుతుందని మాజీ రాజ్యసభ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మీడియా కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఎన్.తులసీరెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం జనచైతన్య వేదిక హాలులో జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో 'వ్యవసాయం పండగా ? దండగా ? అనే అంశంపై చర్చా గోష్టి కార్యక్రమం జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ తులసీరెడ్డి మాట్లాడుతూ ప్రతి మండలానికి ఒక కోల్డ్ స్టోరేజి, ఆహార ధాన్యాలను నిలువ చేసుకునే గోడౌన్లను ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తు లను వినియోగానికి తోడ్పడే విధంగా మార్చడానికి ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్లను ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలని, అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే భారతదేశంలో వ్యవసాయ రంగంలో ఉత్పాదకత చాలా తక్కువగా ఉందని, నీటి పారుదల సౌకర్యాలతో పాటు మంచి ఎరువులు, క్రిమి సంహారక మందులతో పాటు మేలు రకమైన వంగడాలను పెంపొందిస్తే సత్ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. నేడు అమల్లో ఉన్న సాగు నీటి పారుదల ప్రాజెక్టులన్నిటిని సత్వరం పూర్తి చేస్తే ఆంధ్రప్రదేశ్‌లో 90 శాతం వ్యవసాయ భూమికి నీరు అందించగలవచ్చన్నారు. ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సుల మేరకు రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర లభించే విధంగా ప్రత్యేక చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని, రాయలసీమలో ఎర్ర చందనమును ఎక్కువగా ప్రోత్సహిస్తే రైతులు లాభపడతారని చెప్పారు. వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో వ్యవసాయ రంగంపై 46 శాతం మంది ఆధారపడి జీవిస్తున్నారన్నారు. జాతీయ ఆదాయంలో వారు కేవలం 17 శాతం వాటా మాత్రమే పొందుతున్నారని, ప్రపంచ స్థూల ఉత్పత్తిలో 64 శాతం సేవల రంగం నుండి..30 శాతం పరిశ్రమల రంగం నుండి లభిస్తుండగా వ్యవసాయ రంగం వాటా కేవలం 6 శాతం మాత్రమే ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ ఎన్.వేణు గోపాలరావు మాట్లాడుతూ పంట భూములను వ్యవసాయేతర కార్యక్ర మాలకు వినియోగించరాదనే ప్రముఖ వ్యవసాయ శాస్త్ర వేత్త ఎంఎస్ స్వామినాథన్ సూచనలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లెక్కచేయడం లేదని ధ్వజమెత్తారు. భారీ ప్రాజెక్టులకు బదులు చిన్న తరహా ప్రాజెక్టులు, చెక్ డ్యామ్‌లు, చెరువు లను అభివృద్ధి చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ చర్చా గోష్టిలో రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఒరుగంటి నారాయణరెడ్డి, కౌలు రైతుల సంఘం అధ్యక్షులు బి.శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ఈమని అప్పారావు, ఉగ్గం సాంబశివరావు, జయసుధ తదితరులు పాల్గొని మాట్లాడారు.

పేజ్ థెరపీతో పేషంట్ ప్రాణాలు కాపాడిన 'శ్రీ హాస్పిటల్' బృందం

- శ్రీ హాస్పిటల్‌లో ఏపీలోనే మొట్టమొదటి పేజ్ థెరపీ చికిత్స

- మీడియా సమావేశంలో వెల్లడించిన ప్రముఖ ఇన్ఫెక్షన్ స్పెషలిస్ట్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డాక్టర్ రామకృష్ణ ప్రసాద్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఇన్ఫెక్షన్ సోకి ప్రాణాపాయ స్థితిలో వచ్చిన పేషంట్‌ను కాపాడినట్లు ప్రముఖ ఇన్ఫెక్షన్ స్పెషలిస్ట్, సమిష్ట హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (శ్రీ)మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి తెలిపారు. ఈ మేరకు బుధవారం హాస్పిటల్ సమావేశ హాలు నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యాధి నియంత్రణకు వాడే యాంటీబయటిక్స్ పని చేయకపోవటం వలన తీవ్ర అనారోగ్యానికి గురై శ్రీ హాస్పిటల్‌కు వచ్చిన పేషంట్‌కు ఏపీలోనే మొట్టమొదటిసారిగా పేజ్ థెరపీ అనే నూతన చికిత్స ద్వారా ఆమె ప్రాణాలు కాపాడినట్లు చెప్పారు. బాపట్ల చిల్లా వేదుళ్ళపల్లి గ్రామానికి చెందిన ప్రభావతి (72 సంవత్సరాలు) థైరాయిడ్ క్యాన్సర్ తో బాధపడుతుందని, క్యాన్సర్ కుదుంటికి సోకి బోన్ పూర్తిగా దెబ్బతినటంతో ఆర్థో పెడిక్ వైద్యులు శస్త్ర చికిత్స చేసి ఇంప్లాంట్ అమర్చి నట్లు పేర్కొన్నారు. దీంతో ఇన్ఫెక్షన్ సోకి తీవ్ర ఇబ్బంది పడినట్లు, ఆరు నెలలుగా ఇంట్లో మందులు వాడినా గాయం మానలేదన్నారు. దీంతో యాంటీ బయటిక్స్ వాడటం వలన రక్తంశాతం తగ్గిపోయి పల్స్ పడిపోయి అపస్మారక స్థితిలో శ్రీ హాస్పిటల్‌కు వచ్చినట్లు తెలిపారు. ఆ పేషంట్ వచ్చిన వెంటనే వైద్య పరీక్షలు చేయగా అత్యధికంగా యాంటీబయ టిక్స్ వాడటం వలన మందులు పని చేయటం లేదని నిర్ధారించినట్లు పేర్కొన్నారు. దీంతో బెనారస్ విశ్వ విద్యాలయానికి చెందిన గోపాలనాడ్ పేజ్‌లు పంపించడం ద్వారా ఆ పేషంట్‌కు 2025, జనవరి 26న పేషంట్‌కు ఏర్పడిన గాయాన్ని ఓపెన్ చేసి శరీరంలోకి పేజ్ థెరపీ పంపించినట్లు చెప్పారు. ఒకసారి పేజ్ థెరపీ చేసి మూడు రోజుల పాటు ఆసుపత్రిలో ఉంచి మరలా వారం తరువాత రెండోసారి పేజ్ థెరపీ చేసినట్లు డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ రామకృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. తీవ్ర ఇన్ఫెక్షన్‌తో ప్రాణాలు పోవటానికి సిద్ధంగా ఉన్న ఆ పేషంట్‌ను కాపాడినందుకు తమ బృందానికి చాలా గర్వంగా ఉందన్నారు.

ఎన్టీఆర్ ప్రజల కోసం జీవించారు

- ఎన్టీఆర్ విగ్రహావిష్కరణలో బాలకృష్ణ

విశాలాంధ్ర-తుళ్లూరు: అమరావతి రాజధాని ప్రాంతమైన తుళ్లూరు గ్రామంలోని అయ్యన్న చెరువు మెయిన్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ బుధవారం ఆవిష్కరించారు. తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌తో కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి, ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ జీవిత చరిత్రను, ఆయన ప్రజాసేవా, తపనను బాలకృష్ణ స్మరించారు. విగ్రహదాత కొల్ల వెంకటేశ్వరావు అభినందించారు.

బాలకృష్ణకు ఘనసత్కారం: విగ్రహావిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన బాలకృష్ణకు తుళ్లూరు మండల తెలుగు యువత అధ్యక్షుడు మూల్పూరి నరేష్, దామినేని రిషీ ఆధ్వర్యంలో గజమాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సత్కరించి, నరసింహస్వామి విగ్రహాన్ని బహూకరించారు. ఈ సత్కారంపై బాలకృష్ణ సంతోషం వ్యక్తం చేసి, వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి దామినేని శ్రీనివాసరావు, తుళ్లూరు మండల తెలుగు యువత అధ్యక్షులు మూల్పూరి నరేష్ చౌదరి, తుళ్లూరు మండల తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ ధనేకుల వెంకట సుబ్బారావు, తుళ్లూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాటా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో భారీ వర్షం

- పొంగి పొర్లుతున్న వాగులు, చెరువులు

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో బుధవారం ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. ఈ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పొలాలన్నీ చదును అయ్యాయి. భారీ వర్షాలకు తోడు సాగర్ నుండి నీటిని విడుదల చేయడం వలన మండలంలో అన్ని గ్రామాల్లో వాగులు, చెరువులు, కాలువల్లో వర్షపు నీరు పొంగిపొర్లుతుంది. మండలంలో మాచవరం, అన్నవరం, విప్పర్లపల్లి గ్రామాల్లో గల ఓగేరు వాగు విస్తృతంగా ప్రవహి స్తుంది. మండలంలో బెహరా వారి పాలెం (దాసరి పాలెం) నుండి మాచవరం గ్రామానికి వెళ్ళే రోడ్డు మీద గల ఓగేరు వాగు విస్తృతంగా ప్రవహించటం వలన ఆయా గ్రామస్తుల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది.ఓగేరు వాగుపై మాచవరం గ్రామ సమీపంలో నిర్మించిన బ్రిడ్జి మీదుగా వర్షపు నీరు ఉధృతంగా ప్రవహించటం వలన వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఎంతో ప్రయాస పడి బ్రిడ్జి మీదుగా వాహనాలను నడపవలసి వచ్చిందని వాహనదారులు అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నూతనంగా బ్రిడ్జి నిర్మించాలని ఆయా గ్రామస్తులు కోరుతున్నారు.

భారీ వర్షాలకు పొంగిపొర్లుతున్న వాగులు

- నీట మునిగిన పొలాలు

-జలమయమైన రహదారులు

- స్తంభించిన రాకపోకలు

విశాలాంధ్రబ్యూరో-పల్నాడు జిల్లా: ఉమ్మడి గుంటూరు జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు వంకలు పొంగిపొర్లు తున్నాయి. వరి, వాణిజ్య పంటలు నీట మునిగాయి. రహదారులు జలమయం కావడంతో రాకపోకలు నిలిచి పోయాయి. బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ హెచ్చరికలతో ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్నారు.

సత్తెనపల్లి-పిడుగురాళ్ళ రోడ్ మార్గం బంద్.. భారీ వర్షాల కారణంగా రాజుపాలెం మండలం అనుపాలెం వద్ద రోడ్ మీద వాగు పొంగి పొంగి ప్రవహిస్తుండడంతో గుంటూరు నుండి మాచర్ల వెళ్ళే వాహనాలను సత్తెనపల్లి ఊరి చివరలో నిలిపివేసి నరసరావు పేట మీదుగా పంపిస్తున్నారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ భారీ వరద ప్రవాహం.. నాగార్జునసాగర్ కు ఎగువ నుండి భారీగా వరద ప్రవాహం కొనసాగుతుంది దీంతో అధికారులు బుధవారం 24 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు ఇన్ ఫ్లో, 1,74,533 క్యూసెక్కులు కాగా ఔట్ ఫ్లో 2,33,051 క్యూసెక్కులు గా ఉంది పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కు గాను ప్రస్తుత నీటి మట్టం 589.30 అడుగులకు చేరింది. పూర్తి స్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుత సామర్థ్యం 309.95 టీఎంసీలు ఉన్నట్లు డ్యాం అధికారులు తెలిపారు.

సీసీ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-తెనాలి : పురపాలక సంఘ పరిధిలోని 3,26,20, 19వ వార్డులలో సీసీరోడ్లు, డ్రైనేజీ పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ తాడి బోయిన రాధిక, మున్సిపల్ కమిషనర్ లక్ష్మీపతి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 20వ వార్డులో సీసీ రోడ్డు, డ్రైన్లకు రూ.38లక్షలు, 3వ వార్డులో రూ.35 లక్షలు, 26వ వార్డులో రూ.16 లక్షలతో సీసీ రోడ్లు, కల్వర్టు పనులు ప్రారంభించామని చెప్పారు. ఖుద్దూస్, సూరిబాబు, దేసు యుగంధర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

దారాను పరామర్శించిన జంగాల

విశాలాంధ్ర-దుగ్గిరాల : మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామ సీపీఐ సీనియర్ నాయకులు, గ్రామ సీపీఐ మాజీ కార్యదర్శి ధారా గురునాథం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయనను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జంగాల అజయ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు మేడా హనుమంత రావు, కోట మాల్యాద్రి, నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుప తయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వర రావులు పరామర్శించారు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అన్ని వేళలా పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా జంగాల వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు.

ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాల ర్యాలీ

విశాలాంధ్ర-నరసరావుపేట: దేశవ్యాప్తంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసనగా వర్షం సైతం లెక్కచేయకుండా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ పార్క్ వద్ద నిరసన ర్యాలీ నిర్వహించారు. భారతదేశంలో పైన ట్రంపు చర్యలను ఖండిస్తున్నామని భారతదేశం ఉత్పత్తి చేస్తున్న ఉత్పత్తులు పైన విపరీతమైనటువంటి భారాలను తీవ్రంగా ఖండిస్తున్నామని కార్మిక వర్గం సృష్టించిన సంపదను మోదీ ప్రభుత్వం ఆదాని, అంబానీలకు దోచిపెడుతుందని పండించిన రైతులకు గిట్టు బాటు ధర చట్టాలు లేవని లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలని వ్యవసాయ రంగంలో కార్పొరేట్ కార్పొరేటర్ల దోపిడిని ప్రవేశ ప్రవేశ ప్రవేశాన్ని అరికట్టాలని కార్మిక సంఘాలు రైతు సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయని కార్మిక సంఘాల నాయకులు అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ ఆంజనేయులు, నాయక్, డి సుకుమారి, ఎస్ కే సిలార్,ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శులు ఉలవలపూడి రాము, ఏ గోపాలరావు, కిసాన్ సభ రాష్ట్ర అధ్యక్షులు తోట ఆంజనేయులు, పిడిఎం రాష్ట్ర నాయకులు వైవి రావు, ఏఐటియుసి జిల్లా నాయకులు ఉప్పలపాటి రంగయ్య, ఎస్.కె చిన్న జాను సైదా, కోయ శ్రీను, యు రాజు, పిడిఎం రామారావు రామకృష్ణ కుల నిర్మాణ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కె ఎస్ కృష్ణ, ఫిరోజ్, రైతు సంఘం నాయకులు నర్రా వెంకట రత్నం, నర్రా వెంకట త్రిమూర్తి, శివ తదితరులు పాల్గొన్నారు.

కూలిన సెంట్రింగ్ : తప్పిన పెనుప్రమాదం

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లి పట్టణంలోని బైపాస్ రోడ్ సమీపంలో అవర్ ప్లేస్‌కి వెళ్లే దారిలో నిర్మాణంలో ఉన్న ఓ భవనానికి సంబంధించి సెంట్రింగ్ మంగళవారం అర్ధరాత్రి కుప్ప కూలిపోయింది. కూలిన సెంట్రింగ్ అటుగా వెళుతున్న హై టెన్షన్ విద్యుత్ లైన్ మీద పడింది. ఆ సమయంలో ప్రజలు ఎవరూ రాకపోకలు సాగించకపోవడంతో పెనుప్రమాదం తప్పిoది. వర్షంతో కూడిన భారీ గాలులకు సెంట్రింగ్ కుప్పకూలి పోయిందని స్థానికులు భావిస్తున్నారు. అదే పగలైతే పెద్దఎత్తున ప్రాణనష్టం సంభవించేది. ఎటువంటి ప్రమాదం జరగ పోవటంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

సీపీఐ గుంటూరు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : శ్రమజీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఐ గుంటూరు జిల్లా 26వ మహాసభలు ఈ నెల 17, 18 తేదీలలో జరుగనున్నాయని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ హమాలీ(ముఠా) వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర ఉపప్రధానకార్యదర్శి రావుల అంజిబాబు కోరారు. స్థానిక నగర ముఠా కార్మిక సంఘం కార్యాలయం రేగుల రాఘవయ్య భవనంలో బుధవారం జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లా సివిల్ సప్లయీస్ కమిటీ సమావేశానికి ముఠామేస్త్రి కట్టా బాబురావు(ప్రత్తిపాడు) అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రావుల అంజిబాబు మాట్లాడుతూ భారతదేశంలో శతవసంతాలు పూర్తి చేసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ దున్నేవాడికే భూమి ఉండాలని, పేద, దళిత, మైనార్టీ, వెనుకబడిన వర్గాల రక్షణ కోసం దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహించిందని, ఇల్లు లేని నిరుపేద ప్రజల కోసం నివేశనా స్థలాలు, భూ పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. బ్యాంకులు జాతీయ కారణం చేయడంలో కేంద్ర ప్రభుత్వాలపై ప్రజా ఉద్యమాలు నిర్వహించారన్నారు. నేడు కేంద్రం లోని నరేంద్ర మోదీ మూడోసారి అధికారంలోకి రాగానే 44 కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొని రావాలని ప్రయత్నాన్ని మళ్లీ ప్రారంభించడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ఉద్యోగ వర్గాల వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు నిర్వహించేందుకు దేశవ్యాప్తంగా గల్లీ నుంచి ఢిల్లీ దాకా శాఖల వారీగా మహాసభలు నిర్వహించు కుంటూ భవిష్యత్ పోరాటాలకు ఈ మహాసభలు వేదిక కానున్నాయన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించగలిగిన ఏకైక ప్రజల పార్టీ సీపీఐ తెలిపారు. సమావేశ అనంతరం జిల్లా మహాసభల వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కోట్ల మరియ దాసు, మారం వెంకటేశ్వరరెడ్డి, అశోక్ రెడ్డి, కె.ఫుసి బాబు, పి.మల్లయ్య, సురేష్, రమేష్, గోపి, బొంత అశోక్, చౌటపల్లి ఏలియా, బొంత నాగేశ్వరరావు, టి.ప్రసాదు, గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర మహాసభలకు తరలిరండి

విశాలాంధ్ర-దాచేపల్లి : ఈ నెల 23న ఒంగోలులో జరిగే సీపీఐ రాష్ట్ర మహాసభలకు అన్ని వర్గాల ప్రజలు, మహిళలు తరలిరావా లని పార్టీ దాచేపల్లి మండల శాఖ పిలుపునిచ్చింది. ఈ మేరకు బుధవారం నారాయణపురంలోని పార్టీ కార్యాలయంలో స్థానిక నాయకులు మీడియాతో మాట్లాడారు. ఆ రోజు నెల్లూరు బస్టాండ్ మున్సిపల్ గ్రౌండ్ వద్ద నుంచి మహా ప్రదర్శన, అనంతరం అద్దంకి బస్టాండ్ వద్ద కొత్త మార్కెట్ మైదానంలో బహిరంగ సభ జరుగనుంది. దీనికి మాజీ ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ సభకు అధ్యక్షత వహిస్తారని, ముఖ్యఅతిథులుగా మాజీ ఎంపీ, సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, ఎమ్మెల్యే, సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జేవీ సత్యనారాయణ మూర్తి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఈశ్వరయ్య తదితరులు హాజరవుతారన్నారు. రాష్ట్ర ప్రజా నాట్యమండలి కళాకారుల ఆధ్వర్యంలో వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఉన్నాయ న్నారు. అనంతరం 28వ రాష్ట్ర మహాసభలకు సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సీపీఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, ఏఐటీయూసీ గురజాల నియోజకవర్గ అధ్యక్షుడు వేముల వెంకటరెడ్డి, పార్టీ మండల శాఖ కార్యదర్శి కొమెర వెంకట్రావు, నేతలు తెలనాకుల సత్యనారాయణ, బుర్రి కృష్ణారెడ్డి, తమ్మిశెట్టి శ్రీరాములు, రేపూరి రామయ్య, చిన్న షైదా, కొండలు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు

- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి పరిధిలోని రత్నాల చెరువులోని శ్రామిక నగర్ భవన ఋషి గుడి, ఎన్నారై జంక్షన్, చినకాకాని దీన్ దయాల్ నగర్, మంగళగిరి టిడ్కో కాజ ప్రాంతా లలో గత రాత్రి కురిసిన భారీ వర్షాలకు రోడ్లపై నీరు నిలిచిపోవ డంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సీపీఐ నాయ కులు అన్నారు. బుధవారం వర్షపు నీరు నిలవ ఉన్న ప్రాంతాలను సీపీఐ నాయకులు పరిశీలించారు. సమస్య పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులతో చర్చిస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణలు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా రత్నాల చెరువులో భారీ వర్షాలకు వర్షపు నీరు నివాస గృహాలలోకి చేరడం వలన స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని సంబంధిత అధికారులు సత్వరమే తగు చర్యలు చేపట్టి వారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరారు. కార్యక్రమంలో రత్నాల చెరువు శాఖ కార్యదర్శి ఆకురాతి శ్రీనివాసరావు, గంజి పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

- మంత్రి నారాయణను కోరిన ఎమ్మెల్యే మాధవి

విశాలాంధ్ర-గుంటూరుసిటీ: గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలకు తగిన నిధుల మంజూరుపై మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణతో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి బుధవారం సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ సమీక్షా సమావేశానికి ఎమ్మెల్యేలు గళ్ళా మాధవి, మొహమ్మద్ నసీర్, బూర్ల రామాంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి పశ్చిమ నియోజకవర్గ ప్రజలను వేధిస్తున్న ముఖ్య సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వీటిలో వీధి కుక్కల నియంత్రణ, ఖాళీ స్థలాల శుభ్రపరిచే చర్యలు, కాలువల శుభ్రత, మౌళిక వసతుల మెరుగుదల, డ్రైనేజ్ సమస్యలు ఉన్నాయి. వీధి కుక్కల సమస్య, పారిశుద్ధ్య లోపాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని మంత్రిని కోరాను. మంత్రి పొంగూరు నారాయణ ఈ సమస్యలను సానుకూలంగా పరిగణించి, త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే మాధవి తెలిపారు.

ఆర్ఆర్ హ్యాండ్లూమ్స్ షోరూంను ప్రారంభించిన మంత్రి లోకేష్

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి పట్టణం జీఆర్ స్కూల్ రోడ్‌లో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్ధయ్య మనవడు ఆర్.రోహిత్ బాబు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఆర్ఆర్ హ్యాండ్లూమ్స్ షోరూమ్‌ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా షోరూమ్ వద్దకు చేరుకున్న మంత్రి లోకేష్‌కు నిర్వాహకులు, స్థానిక టీడీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి షోరూమ్‌ను లాంఛనంగా ప్రారంభించారు. షోరూమ్ మొత్తం కలియతిరిగి చేనేత వస్త్రాలను మంత్రి పరిశీలించారు. నారా భువనేశ్వరి, నారా బ్రాహ్మణి కోసం చేనేత చీరలను కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్ధయ్య, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జాషువా పేరు పెట్టాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు జిల్లా లేదా పల్నాడు జిల్లాకు కవి చక్రవర్తి గుర్రం జాషువా పేరు పెట్టాలని మాజీమంత్రి డొక్కా మాణిక్యవర ప్రసాద్ సబ్ క్యాబినెట్ కమిటీ సభ్యులను కోరారు. ఈ మేరకు బుధవారం అమరావతి సచివాలయంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ సబ్ క్యాబినెట్ కమిటీకి, మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పల్నాడు జిల్లా వినుకొండలో జన్మించిన గుర్రం జాషువా తన సాహిత్యం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా పేరుగాంచారని కొనియాడారు. ఈ జిల్లాలకు గుర్రం జాషువా పేరు పెట్టటం వలన ఆయనకు గౌరవం దక్కుతుందని అన్నారు. తాను విన్నవించిన విన్నపానికి ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్ సబ్ కమిటీ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాషువా కళా పీఠం నాయకులు నూతక్కి సతీష్, అత్తోట జోసెఫ్ కుమార్, సొపాటి రమేష్ బాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు దుడ్డు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

దేశభక్తి ప్రజల్లో పెంపొందించాలి - కెవికె సమన్వయకర్త డాక్టర్ సుధారాణి

విశాలాంధ్ర-ఘంటసాల : ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల గ్రామంలో హర్ ఘర్ తిరంగా (జాతీయ జెండాను ప్రతి ఇంటికి) ర్యాలీ ను నిర్వహించారు. కె.వి.కె సమన్వయకర్త డాక్టర్ డి.సుధారాణి మాట్లాడుతూ 3 వ దశ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం కె.వి.కె సిబ్బంది, విద్యార్థినీలతో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందనన్నారు . దేశభక్తి ప్రజల్లో పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయనన్నారు. ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొనడం వలన విద్యార్థినీలలో దేశంపట్ల భక్తీ పెరుగుతుందని, రేపటి పౌరులై దేశ పురోగతిని పెంపొదించడానికి ముందడుగు వేస్తారని ఆశిస్తున్నట్లుగా తెలిపారు . ఈ కార్యక్రమంలో కె.వి.కె శాస్త్రవేత్తలు జి. కృష్ణవేణి. డా. రేవతి, డా. యశ్వంత్, డా. మంజూవాణి,డా. వెంకటలక్ష్మి, సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థినీలు పాల్గొన్నారు.

పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-తిరువూరు: మండలంలోని ముష్టికుంట్ల, చింతలపాడు గ్రామాలలో బుధవారం మండల వ్యవసాయ అధికారి పి పద్మ పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆమె మాట్లాడుతూ రైతులందరూ ప్రత్తి పంట బీమా చేయించుకొనుటకు ఆగస్టు 15 ఆఖరి తేదీ , వరి పంటకు ఆగస్టు 31 ఆఖరు తేదీ కావున రైతులందరూ సమీప మీ సేవ నందు లేదా బ్యాంకు లేదా పి. ఎ.సి. స్ నందు నమోదు చేయించుకోవాలని తెలియచేశారు. ఖరీఫ్ సీజన్ లో పంట వేసిన ప్రతి రైతు తాము వేసిన పంటలను తప్పనిసరిగా %వ%- పంట యాప్ నందు నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముష్టికుంట్ల సర్పంచ్ జి. కోటేశ్వర రావు, పి ఎ సి ఎస్ చైర్మన్ గద్దె అనిల్, చింతలపాడు సర్పంచ్ చాట్ల దానయ్య, రైతులు, ఆర్. ఎస్. కె సిబ్బంది సూర్య నారాయణ, ఏ హెచ్ ఏ శ్రీనివాస రావు, ముష్టికుంట్ల పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రత్తి పంటను పరిశీలించారు ప్రత్తి పంట ఉపయోగాలు తెలుసుకున్నారు.

వర్షాలకు వరిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

విశాలాంధ్ర-ఘంటసాల : ప్రస్తుత కాలంలో గత 2 రోజులుగా కురుస్తున్న అధిక అకాల వర్షాలకు మండలంలో వివిధ దశల్లో ఉన్న వరి పంట ముంపుకు గురి అయ్యే అవకాశం ఉందని కే వి కే సమన్వయ కర్త డా. సుధారాణి అన్నారు .ఆమె మాట్లాడుతూ ఈ వర్షాలు ఇంకా 2 రోజులు నమోదు ఉన్నందున రైతులు తగు సమయానుకూల జాగ్రత్తలు చేపట్టాలన అన్నారు. వర్షాలకు నారుమడిలో విత్తనం చల్లిన 2-3 రోజుల వయసులో 3 కన్నా ఎక్కువ రోజులు నీట మునిగితే మొలక శాతం గణనీయంగా తగ్గుతుంది. వీలైనంత త్వరగా నీరు బయటకు తీసి వేయాలి. విత్తిన 7 నుండి 30 రోజుల మధ్యలో నారుమడి 5 కన్నా ఎక్కువ రోజులు మునిగితే నారు దెబ్బతినే అవకాశం ఉంది. పిలకల దశలో వరి పంట మునిగితే నీరు బయటకు తీసిన తరువాత ఎకరానికి 20 కిలోల యూరియాం20 కిలోల పోటాష్ అదనంగా వేసుకోవాలి. ఈ విధంగా బూస్టర్ డోస్ వేసుకోవడం వలన మొక్క ముంపు ప్రభావం నుండి త్వరగా కోలుకుంటుంది. కోలుకున్న తర్వాత కుళు ్ళ తెగులు రాకుండా లీటరు నీటికి 1గ్రా కార్బెండజిం లేదా 2 గ్రా కార్బెండజిం ం మాంకోజెబ్ కలిసిన మిశ్రమం గానీ పిచికారీ చేసుకోవాలి. పొడ తెగులు వ్యాప్తికి హెక్సాకొనజోల్ 2 మీ.లీ లేదా వాలిడామైసిన్ 2 మీ.లీ లేదా అజాక్సిస్ట్రోబిన్ 1 మీ.లీ చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

డ్రగ్స్ జోలికెళ్లొద్దు

- లక్ష్య సాధన దిశగా అడుగులేయండి
- ఎన్డీపీఎస్ చట్టంపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలి
- యునైటెడ్ కాలేజీ ఫస్ట్ ఇయర్ విద్యార్థుల స్వాగతోత్సవం సంయుక్తలో ఈగల్ అధిపతి, ఐజీ ఆకే రవికృష్ణ
- యునైటెడ్ విద్యార్థులతో నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ
- సృజనాత్మకంగా, స్ఫూర్తిదాయకంగా విద్యార్థుల కళా ప్రదర్శనలు
- కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజయవాడ డీసీపీ కె.జి.వి. సరిత, ఈగల్ ఎస్పీ కె. నగేష్ బాబు

విశాలాంధ్ర- విజయవాడ ఎడ్యుకేషన్ : విద్యార్థులు మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన దిశగా అడుగులేయాలని ఈగల్ అధిపతి, ఐజీ ఆకే రవికృష్ణ అన్నారు. యునైటెడ్ హోటల్ మేనేజ్మెంట్ కాలేజీ ఫస్ట్ ఇయర్ విద్యార్థుల స్వాగత కార్యక్రమాన్ని 'సంయుక్త' పేరుతో బుధవారం నిర్వహించారు. మాకినేని బసవపున్నయ్య ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఐజీ ఆకే రవికృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులతో నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ.. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉత్తమ పౌరులుగా ఎదగాలని రవికృష్ణ పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాలు, గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అటువంటి దుర్వ్యసనాల బారినపడితే జీవితం అంధకారంగా మారుతుందని హెచ్చరించారు. నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ సబ్ స్టాన్సెస్ (ఎన్డీపీఎస్) చట్టం పట్ల విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కేసుల్లో పట్టుబడిన వారికి 20 ఏళ్ల వరకు జైలుశిక్ష, రూ. 2 లక్షల వరకు జరిమానా విధించబడతాయని చెప్పారు. విద్యార్థులపై ఈ చట్టం కింద కేసు నమోదైతే జీవితం అంధకారంగా మారుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాల వినియోగానికి, సరఫరాకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం, విజయవాడ డీసీపీ కె.జి.వి. సరిత మాట్లాడుతూ.. జీవితంలో స్థిరపడి తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలని, దేశ ప్రగతికి కృషి చేయాలని అన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం విద్యా సంస్థల నిర్వాహకులు, విద్యార్థులు ముందుకు రావాలని కోరారు. ఈగల్ ఎస్పీ కె. నగేష్ బాబు ప్రసంగిస్తూ.. ఆతిధ్య రంగంలో ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అపారమైన ఉపాధి అవకాశాలున్నాయని, ఈ రంగాన్ని కెరీర్ గా ఎంచుకున్న యునైటెడ్ కాలేజీ విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్తు ఉంటుందని అన్నారు. నషా ముక్త్ భారత్ అభియాన్ లక్ష్య సాధనలో విద్యార్థులే కీలకమని నగేష్ బాబు పేర్కొన్నారు. యునైటెడ్ కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ అబ్దుల్ రజాక్ ప్రసంగిస్తూ.. తమ విద్యార్థులందరూ ఐక్యంగా అభివృద్ధి సాధించాలనే సంకల్పంతో, ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశామన్నారు. యునైటెడ్ అనే తమ కళాశాల పేరుకు సంస్కృత అర్థమైన 'సంయుక్త'గా ఈ కార్యక్రమానికి నామకరణం చేశామని వివరించారు. విద్యార్థుల్లోని కళా నైపుణ్యాలను వెలికితీసి, వారిని బహుముఖ ప్రతిభావంతులుగా తీర్చిదిద్దటమే 'సంయుక్త' లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గెస్ట్ ఫ్యాకల్టీ అబ్దుల్ రెహమాన్, యునైటెడ్ కాలేజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కరీమా, ప్రిన్సిపాల్ జగదీష్ జంపన, ఈవెంట్ మేనేజర్ ఉష, ఈగల్ ఇన్స్పెక్టర్ ఎం. రవీంద్ర, ఎస్సై ఎం. వీరాంజనేయులు, యునైటెడ్ కళాశాల ఫ్యాకల్టీ బృందం, లెక్చరర్లు, సిబ్బంది పాల్గొన్నారు. ఇటీవల ఐపీఎస్ హోదా పొందిన ఎస్పీ నగేష్ బాబును యునైటెడ్ కాలేజీ యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

అవయవ దానంపై అవగాహన



విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : మణిపాల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ అవయవ దాన దినోత్సవం పొరస్కరించుకొని అవయవ దానంపై కనూరులోని వీఆర్ సిద్ధార్థ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ లో అవయవ దానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులతో ముఖాముఖి చర్చ జరిపి, అవయవ దానంపై ఉన్న సందేహాలకు నిపుణులు సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఏ. మోహన్, ఏపీ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ (అడ్మినిస్ట్రేషన్ %డ% ఐటి) మరియు ఎన్‌టిఆర్ జిల్లా ఇన్‌చార్జ్ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మాట్లాడుతూ, "ప్రతీ సంవత్సరం రోడ్డు ప్రమాదాల్లో అనేక వారి అవయవాలు కోల్పోతున్నారని, కొంత మంది మరణిస్తున్నారన్నారు. అవయవ దానం వల్ల ఇతరులకు కొత్త జీవం అందుతుందని, అందుకే హెల్మెట్ ధరించడం, రోడ్డు నియమాలు పాటించడం ముఖ్యమని, అలాగే అవయవదానంపై సానుకూల దృక్పథం పెంపొందించుకోవాలి" అని తెలిపారు. మణిపాల్ హాస్పిటల్ విజయవాడ డైరెక్టర్ జె. రమణ్జనేయ రెడ్డి మాట్లాడుతూ, "అవయవ దానం అనేక ప్రాణాలను కాపాడుతుంది" అని చెబుతూ, అక్కడి విద్యార్థులతో అవయవదాన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాన్ని రెడ్ ఎఫ్‌ఎమ్ ఆర్జే స్వీటీ, రామ్, సుధాకర్ తమ ప్రత్యేక శైలిలో నిర్వహించారు. సిద్ధార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (డీమ్డ్ టు బీ యూనివర్సిటీ) రిజిస్ట్రార్ ఎం. రవిచంద, వైద్యులు మరియు డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్‌ను స్వాగతించారు. మణిపాల్ హాస్పిటల్ నుండి డా. ఉతమ్ శర్మ (క్లినికల్ హెడ్), డా. బతీనా రాజేష్ (కన్సల్టెంట్ మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్), డా. హరిప్రసాద్ (యూరాలజిస్ట్ %డ% రెనల్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్) విద్యార్థులకు అవయవ దానం ప్రాముఖ్యతపై విశదీకరించి అవగాహన కల్పించారు.

గ్రంథాలయాలకు కంప్యూటర్లు, టీవీలు, స్మార్ట్ ఫోన్లు

విశాలాంధ్ర విజయవాడ ఎడ్యుకేషన్ : కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ, ఠాగూర్ గ్రంథాలయా నికి శివశ్రీ చారిటబుల్ ట్రస్ట్,,శిక్షణ ఫౌండేషన్ బెంగుళూరు వారు స్మార్ట్ మొబైల్ ఫోన్లను, రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ డైరెక్టర్ ఏ కృష్ణమోహన్ ,ప్రాజెక్టు మేనేజర్ వి. స్వాతిదేవ్ అందజేసినారు. ఈ సందర్భంగాడైరెక్టర్ ఏ కృష్ణమోహన్ మాట్లాడుతూ జిల్లాలో 70 శాఖా గ్రంథాలయాలను ఎంపిక చేశారన్నారు. ఎంపిక చేసిన గ్రంథాలయాలకు స్మార్ట్ మొబైల్ ఫోన్లను అందచెయ్యడం జరిగిందన్నారు.యువతకు,, మహిళలకు, నిరుద్యోగులకు, విద్యార్థులకు, ఈ డిజిటల్ లైబ్రరీ వ్యవస్థ ద్వారా ఎంతో ఉపయోగం ఉందని తెలియజేశారు. ప్రాజెక్టు మేనేజర్ వి. స్వాతిదేవ్ మాట్లాడుతూ ఈ డిజిటల్ లైబ్రరీ వ్యవస్థ చాలా అవసరమని,, ఎంపిక చేసిన గ్రంథాలయాలకు 2.కంప్యూటర్స్,,1 స్మార్ట్ టీవీ, 1 స్మార్ట్ ఫోన్,,ఉచిత ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఫౌండేషన్ టీం ప్రతినిధులు డి. సత్యనారాయణ,ఐ. రాజారావు, జి. బుచ్చిబాబు, జి. కార్తీక్, కార్యదర్శి వి. రవికుమార్ ఠాగూర్ గ్రంథాలయాధికారి కె .రమాదేవి, గన్నవరం గ్రంథాలయాధికారి .కె. నాగరాజు, తిరువూరు గ్రంథాలయ అధికారి కే పద్మావతి, నూజివీడు గ్రంథాలయాధికారి బి శ్రీనివాస్, జిల్లాలోని ఇతర గ్రంథాలయ అధికారులు పాల్గొన్నారు

ఇంజనీరింగ్ కోర్సు నుంచే విద్యార్థుల కెరీర్ ప్రారంభం

- లక్ష్యాన్ని ఎంపిక చేసుకుని, దానిని సాధించేందుకు కృషి చేయాలి
- విద్యార్థులు లైబ్రరీకి వెళ్లి చదవడం అలవరుచుకోవాలి
- డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ వెలగా జోషి
- వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు ఓరియెంటేషన్

విశాలాంధ్ర విజయవాడ ఎడ్యుకేషన్ : ప్రతి విద్యార్థి ప్రొఫెషనల్ కోర్సులలో చేరినప్పుడే ఒక లక్ష్యాన్ని ఎంపిక చేసుకోవాలని, దాన్ని సాధించేందుకు విధిగా లైబ్రరీకి వెళ్లి కష్టపడి చదవాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ వెలగా జోషి చెప్పారు. విద్యార్థుల కెరీర్ ఇంజనీరింగ్ విద్య నుంచే ప్రారంభమవుతుందని తెలిపారు. ఇంజనీరింగ్ తోపాటు దూరవిద్య విధానంలో డిగ్రీ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. విజయవాడ రూరల్ మండలం నున్నలోని వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఇంజనీరింగ్ విద్యార్థుల ఓరియెంటేషిన్ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ వెలగా జోషి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విధిగా పత్రికలు చదవాలని చెప్పారు. అంతర్జాతీయ వ్యవహారాలపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తే, గ్రూప్ సర్వీసులు, సివిల్ సర్వీసెస్ పరీక్షలలో రాణిస్తారని తెలిపారు. ఉన్నత స్థానానికి చేరుకోవాలంటే కష్టపడి చదవాలని సూచించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీని డిజిటల్ యూనివర్సిటీగా చేయాలని ప్రభుత్వానికి చూచించగా ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. విద్యార్థుల ఆలోచనా విధానం తదుపరి జనరేషన్ కి ఒక కొత్తదనంగా, ఆదర్శంగా ఉండాలన్నారు. అభివృద్ధికి పేదరికం అడ్డుకాదన్నారు. వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ ఎన్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, తమ కళాశాలలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం నుంచే మంచి కంపెనీలో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థుల సర్వోతోముకాభివృద్ధి తమ లక్ష్యమన్నారు.

వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ పీఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ, జీవితంలో మంచి మార్పు తెచ్చేది ప్రొఫెషనల్ కోర్సు ఇంజనీరింగ్. ఇంటర్ లో ఫస్ట్ క్లాస్ మాదిరిగానే ప్రొఫెషనల్ కోర్సులలో డిస్టింక్షన్ ఉంటుందని, రెగ్యులర్ గా తరగతులకు హాజరైతే దీనిని సాధించడం సులభమని చెప్పారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థుల వ్యవహారశైలిపై దృష్టి సారించాలని సూచించారు. ఇంజనీరింగ్ పూర్తయ్యేలోగానే ప్రముఖ కంపెనీస్ లో జాబ్ సాధించేందుకు మొదటి సంవత్సరం నుంచే సాంకేతిక, కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరుస్తామని తెలిపారు. ఇవి ఉంటే నూరు శాతం సక్సెస్ సాధించే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ డీన్ కే నరేంద్ర కుమార్ రెడ్డి, డిప్లొమా ప్రిన్సిపాల్ ఎన్ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మెరుగైన సేవలు

మాజేరు సొసైటీ చైర్మన్ తిరుమలశెట్టి బాల నాగేశ్వరరావు

విశాలాంధ్ర-చల్లపల్లి : మాజేరు సొసైటీ చైర్మన్‌గా తిరుమల శెట్టి బాల నాగేశ్వరరావు, సభ్యులుగా తిరుమల శెట్టి నాగ రాజశేఖర్, యార్లగడ్డ శ్రీరామచంద్రమూర్తి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ తనమీద నమ్మకంతో చైర్మన్ గా నియమించిన స్థానిక శాసన సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ సహకార సంఘ పరిధి లోని రైతుల శ్రేయస్సుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. రైతుల అభివృద్ధి, సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలను రైతులకు చేరవేసేందుకు తన వంతు కృషి చేస్తానని బాల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. సొసైటీ కార్యకలాపాలను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి, రైతులకు మరింత సహకారం అందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, సంఘ సభ్యులు, సిబ్బంది రైతులు, అభినందించారు. ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ సి ఈ వో ఎస్ ఎస్ చక్రపాణి పాల్గొన్నారు.

ఆయుర్వేద సూపర్ ఫుడ్‌లతో మొటిమలకు వీడ్కోలు

విశాలాంధ్ర -విజయవాడ (వన్ టౌన్): ఆయుర్వేదం ప్రకారం, రుతుపవనాల సమయంలో వచ్చే కాలానుగుణ మార్పులు దోషాలను, ముఖ్యంగా వాత, పిత్త దోషాలను తీవ్రతరం చేస్తాయి. మొటిమలు, దద్దుర్లు వంటి చర్మ సమస్యలకు దారితీస్తాయి. హాట్ డ్రింక్స్, వేయించిన ఆహారాల పట్ల కోరికలు సహజమే అయినప్పటికీ, సరైన చర్మ సంరక్షణతో పాటు, ఆహారం ద్వారా ఈ సీజన్‌లో చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని ప్రముఖ ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ మధుమితకృష్ణన్ పేర్కొన్నారు. శరీరాన్ని పునరుత్తేజ పరచటానికి, చర్మ సమస్యలను నిర్వహించడానికి వర్షాకాలపు ఆహారం కొద్దిగా తీపిగా ఉండటంతో పాటుగా కొద్దిగా నూనె గల ఆహారాలు తీసుకోవటంతో వాత, పిత్త దోషాలను సమతుల్యం చేసుకోవాలని ఆమె సూచిస్తున్నారు. మొటిమలను దూరంగా ఉంచడానికి, స్పష్టమైన చర్మాన్ని కలిగి ఉండటానికి పోషకాలతో పాటు బాదం, పసుపు, ఆమ్లా, వేప, వెల్లుల్లి అనే ఐదు ఆయుర్వేద సూపర్ ఫుడ్‌లను సిఫార్సు చేస్తున్నారు.

ఏబీసీ జెడ్పీస్కూల్‌లో తిరంగా ర్యాలీ

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్: ఏ బి సి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీ వివిఎన్ సత్యనారాయణ వారి ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలులో భాగంగా తిరంగా ర్యాలీని స్థానిక పాఠశాలలో ఎన్సిసి ట్రూప్ కమాండర్ ఎల్. దుర్గారావు ఎన్సిసి క్యాడేట్స్ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఇన్చార్జి దారం ప్రసాద్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వారు మాట్లాడుతూ జాతీయభావము దేశ సౌభ్రాత్వత్వము దేశభక్తి విద్యార్థులలో అభివృద్ధి చెందాలని క్రమశిక్షణగా జీవితాన్ని నడపాలని భవిష్యత్తులో మంచి ఫలితాలను పొంది ఉజ్వల భవిష్యత్తుతో ఉండాలని క్యాడెట్స్ అందరికీ సూచనలు చేసారు.

పోకో ఎం7 ప్లస్ 5 జీ మొబైల్ ఫోన్ ఆవిష్కరణ

విశాలాంధ్ర- విజయవాడ: భారతదేశంలోని ప్రముఖ వినియోగదారు టెక్నాలజీ బ్రాండ్లలో ఒకటైన పోకో సరసమైన స్మార్ట్‌ఫోన్ విభాగంలో తన తాజా ఆవిష్కరణ పోకో ఎం7 ప్లస్ 5 జీని మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. నాన్ స్టాప్ వినోదం, దీర్ఘకాలిక పనితీరు కోసం రూపొందించబడిన పోకో ఎం7 ప్లస్ 5 జీ భారీ 7000 ఎం ఏ హెచ్ సిలికాన్ కార్బన్ బ్యాటరీ, 144 హెచ్ జెడ్ రిఫ్రెష్ రేట్‌తో మద్దతు ఇవ్వబడిన 6.9 అంగుళాల ఎఫ్ హెచ్ డీ ప్లస్ డిస్‌ప్లేతో ఈ విభాగంలో ముందంజలో ఉందని పోకో మొబైల్ విభాగ ప్రతినిధి చెప్పారు. ఇది కేవలం రూ. 12,999 లకు పోకో ఎం7 ప్లస్ 5 జీ 16జీ బీ వరకు టర్బో రామ్ తో జత చేయబడిన, సజావైన మల్టీ టాస్కింగ్ కోసం స్నాప్ డ్రాగన్ 6 ఎస్ జెన్ 3తో అధిక విలువైన పనితీరును అందిస్తుందన్నారు. 144 హెచ్ జెడ్ అడాప్టివ్ రిఫ్రెష్ రేట్ మృదువైన స్క్రోలింగ్, లీనమయ్యే గేమింగ్, అంతరాయం లేని సోషల్ మీడియా బ్రౌజింగ్‌ను నిర్ధారిస్తుందన్నారు. దీని 7000 ఎం ఏ హెచ్ సిలికాన్ కార్బన్ బ్యాటరీ, ఈ విభాగంలో అతిపెద్దది. 1600 ఛార్జ్ సైకిల్స్ కోసం రూపొందించ బడిందనీ, నాలుగు సంవత్సరాల ఉపయోగం తర్వాత కూడా 80 శాతం వరకు సామర్థ్యాన్ని నిలబెట్టుకుంటుంది అని అన్నారు.

అసత్య ఆరోపణలు మానుకోవాలి

విశాలాంధ్ర-పెడన : పెడన ఎమ్మెల్యే కాగిత. కృష్ణ ప్రసాద్ పై వైసిపి నాయకులు చేసిన అసత్య ఆరోపణలను మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం మండల పరిధిలోని పెనుమల్లి గ్రామంలో జరిగిన వైసిపి సమావేశంలో సాగునీరు అందక పొలాలు ఎండిపోతున్నాయని వైసీపీ నాయకులు చేసిన ఆరోపణలో వాస్తవం లేదన్నారు. సక్రమంగా సాగునీరు అందుతుంటే ఎక్కడో మారుమూలన ఉన్న ఆ పొలాన్ని చూపించి మీరు అందడం లేదని చెప్పడం ఎంతవరకు సబబు అని అన్నారు. ఆరోపణలు చేసిన నాయకులు తమ వెంట వస్తే నీరు ఎక్కడ అందడం లేదో తీసుకువెళ్తామని టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ అందరిని కలుపుకుంటూ ప్రజా శ్రేయస్సు కోరి పని చేస్తుంటే లేనిపోని దుష్ప్రచారం చేయడం చాలా దుర్మార్గం అని అన్నారు. ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ని విమర్శించే స్థాయి అర్హత వారికి లేదన్నారు. రాష్ట్రం ఆర్థిక పరిస్థితులు ఎదుర్కొంటున్నప్పటికీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అన్ని సమర్థవంతంగా అమలు చేస్తుంటే వైసీపీ పై స్థాయి నుండి కింద స్థాయి వరకు ఉన్న నాయకులు ఓర్వలేక కూటమి ప్రభుత్వంపై బురద జల్లాలని చూస్తున్నారని అయినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ఈ సమావేశంలో పెడన మండల జడ్పిటిసి అర్జా వెంకట నగేష్, పెడన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శలపాటి. వీర ప్రసాద్, పెడన మండల ప్రధాన తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి సీరం. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ : విజయవాడ రూరల్ మండలంలోని జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీ మోడల్ ప్రైమరీ పాఠశాల నందు ప్రధాన ఉపాధ్యాయులు షేక్ యూసుఫ్ అధ్యక్షతన మత్తు పదార్థాలు, మాదకద్రవ్య రహితంగా మార్చటానికి నా శక్తి మేరకు నేను ప్రతిదీ చేస్తానని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి టీచర్ మాధవి, సువర్చల, మంజుల టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

ఇగ్నో ఆధ్వర్యంలో జాతీయ జెండాల పంపిణి

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రాంతీయ కేంద్రం విజయవాడ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్య క్రమంలో భాగంగా ఎస్.కె.పి.వి.వి. హిందూ హైస్కూల్ విద్యార్థులకు పరిసర ప్రాంత గృహ నివాసులకు ఉచితంగా ఇంటింటికీ జాతీయ జెండాలను ఇగ్నో ప్రాంతీయ కేంద్రం రీజినల్ డైరెక్టర్ డాక్టర్ కె. సుమలత బుదవారం పంపిణి చేసారు. అలాగే హిందూ హై స్కూల్ ఎన్ సిసి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో కలిసి ఇగ్నో ప్రాంతీయ కేంద్రం సిబ్బంది హర్ ఘర్ తిరంగా ర్యాలిని కొత్తపేట లోని హిందూ హై స్కూల్ పరిసర ప్రాంత వీదులలో జాతీయ జెండా ప్రాముఖ్యతను తెలియచేస్తూ అవగాహన ర్యాలిని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె. సుమలత మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్య క్రమం ద్వారా దేశ సమైక్యతను పెంపొందించేందుకు విద్యార్థులు కృషి చేయాలని అలాగే జాతీయ జెండాను ప్రముక్యతను ఇంటిలోని కుటుంబ సభ్యులతో పాటు చుట్టుపక్కల ఉన్న ఇతరులకు కూడా తెలియచేయాలని కోరారు. హర్ ఘర్ తిరంగా కార్య క్రమం దేశవ్యాపతంగా నిర్వహించుకుంటున్న ' సందర్భంలో ఇగ్నో విద్యార్థులకు ఉపాధ్యాయులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇగ్నో సిబ్బంది డాక్టర్ ప్రసాద్ బాబు, డాక్టర్ శరత్ చంద్ర, బాల చందర్ మరియు ఇగ్నో సిబ్బంది తో పాటు హిందూ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు కంచెర్ల శ్రీనివాస రావు, ఎన్ సిసి అధికారి బ్రహ్మేశ్వర రావు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.